www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
14 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:342

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## నారా లోకేష్ తో నేతల భేటీ

- పార్టీ కార్యక్రమాలపై చర్చ

2



## కిషన్ రెడ్డి దీక్ష భగ్నం


- రాత్రి 8 గంటలకు దీక్షా స్థలికి పోలీసులు
- నిరుద్యోగ సమస్యలపై బీజేపీ నిరాహార దీక్ష
- 9 ఏళ్ల పాలనలో నిరుద్యోగులను మోసం చేశారు.
- దీక్షను భగ్నం చేసిన పోలీసులు
- బీజేపీ కార్యాలయంలో కొనసాగిస్తున్న కేంద్రమంత్రి
- ఉద్రిక్తతల మధ్య కిషన్‌రెడ్డి తరలింపు

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో.. ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపిస్తూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. హైదరాబాద్లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఉదయం 11 గంటల నుంచి గురువారం ఉదయం 11 గంటల వరకు 24 గంటలు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో సాయంత్రం ఆరు గంటల వరకే అనుమతులు ఉన్నాయని పోలీసులు దీక్షను ఆపేందుకు ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డి, జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్, పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, పదాధికారులు ఈ నిరసన దీక్షలో పాల్గొన్నారు. తెలంగాణ కోసం 1200 మంది ఆత్మహత్య చేసుకున్నారని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చి తొమ్మిదేళ్లు అయిన ఇప్పటికే నిరుద్యోగులకి ఉద్యోగాలు రాలేదని.. ప్రభుత్వానికి యువతపై ధ్యాస లేదని విమర్శించారు. రాష్ట్రంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం కరవైందని.. నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. అధికారంలోకి వచ్చాక అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

మరోవైపు, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగ సమస్యలపై చేపట్టిన

..మిగతా |2| లో



# కేటీఆర్.. కేసీఆర్ మధ్య గ్యాప్

### తండ్రీకొడుకు మధ్య సఖ్యత లేదు

- నెలలో 15 రోజులు విదేశాల్లోనే ఐటీ మంత్రి
- తెలంగాణ ఉద్యమం గురించి కేటీఆర్ కు ఏం తెలుసు
- సోనియా ఇస్తేనే తెలంగాణ వచ్చింది
- వచ్చే ఎన్నికల్లో 70 నుంచి 80 సీట్లు గెలుస్తాం
- కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

“ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ .. ఆయన కుమారుడు కేటీఆర్ మధ్య గ్యాప్ వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తామే గెలుస్తామన్నారు. రాష్ట్రంలో 70 నుంచి 80 సీట్లను గెలుచుకొని హస్తం పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బుధవారం ఆయన నల్లగొండలో మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో హస్తం గుర్తు జెండా ఎగురవేస్తుందన్నారు. బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించిన కోమటి రెడ్డి కాంగ్రెస్ 70 నుంచి 80 అసెంబ్లీ సీట్లు గెలుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చేది తామేనని, కేసీఆర్, కేటీఆర్ అవినీతి లెక్కలు తేలుస్తామన్నారు. మంత్రి కేటీఆర్ ఓ బచ్చా అని వ్యాఖ్యానించారు.



**హైదరాబాద్,విశాలభారతి:**

కేటీఆర్ ఐటీ మంత్రిగా కాకుండా ఓ విదేశాంగ మంత్రిగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేటీఆర్ నెలకు 15 రోజులు విదేశాల్లో ఉంటున్నాడని విమర్శించారు. విదేశాల్లో తిరిగే కేటీఆర్‌కు తెలంగాణ ప్రజల అవసరం ఏం తెలుస్తుందన్నారు. రాష్ట్ర ఉద్యమంలో కాంగ్రెస్ పాత్ర లేదని అంటున్న కేటీఆర్ బలుపు అన్నారు. సోనియాగాంధీ దయవల్లే తెలంగాణ ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ అంటే బానిసత్వ పార్టీ అన్నారు. కాంగ్రెస్ ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. తండ్రి కేసీఆర్, కొడుకు కేటీఆర్ మధ్య సఖ్యత లేదని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని

..మిగతా |2| లో



## సోనియమ్మ.. ఆన్సర్ మీ

- తెలంగాణ పథకాలు ఎక్కడైనా అమలవుతున్నాయా?
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మీరు ఏ పథకాలు ఇస్తున్నారు?
- మహిళా బిల్లుపై కాంగ్రెస్ వైఖరేంటి?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నలు

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మీటింగ్ పేరుతో నేతలందర్నీ హైదరాబాద్ తీసుకొస్తోందని, ఆ మీటింగ్ కి ముందు తమ ప్రశ్నలకు సోనియా, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్సీ కవిత. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా తెలంగాణ పథకాలకు సరిపోయేవి అమలులో ఉన్నాయా అని ప్రశ్నించారు. పోనీ తెలంగాణకు కాంగ్రెస్ ఇస్తున్న హామీలు ఇంకెక్కడైనా అమలు చేశారా అని అడిగారు. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాకే కాంగ్రెస్ పెద్దలు తెలంగాణలో అడుగు పెట్టాలన్నారు. దివ్యాంగులకు 4వేల పెన్షన్ ఇస్తున్నామని ఆ స్థాయిలో దేశంలో ఎక్కడా ఆర్థిక సాయం లేదని తేల్చి చెప్పారామె. మహిళా బిల్లుపై కాంగ్రెస్ వైఖరి స్పష్టం చేయాలన్నారు.జగిత్యాలలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ కవిత. కార్యకర్తల

..మిగతా |2| లో

## సోనియమ్మ సభకు అడ్డంకులు

- కాంగ్రెస్ అంటే కేసీఆర్ కు భయం
- తన పార్టీ పేరులో తెలంగాణ తీసేసిన కేసీఆర్
- ఈ రాష్ట్రం గురించి మాట్లాడే హక్కు ఆయనకెక్కడిది ?
- చిన జీయర్ పాదాల దగ్గర తెలంగాణ తాకట్టు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



..మిగతా |2| లో

## గవర్నర్, సీఎం విభేదాలతో బిల్లులు ఆగినయ్

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- కేయూ విద్యార్థులపై దాడికి ఖండన
- టెట్, డీఎస్సీ ఒకేసారి నిర్వహించడం సరికాదు
- అంగన్‌వాడీ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- విదేశీ విద్యకు ప్రభుత్వం సాయం ఇవ్వడం లేదు
- విద్యార్థులు, యువత కోసం పార్టీ ఎన్నికల డిక్లరేషన్ విడుదల

**విశాల భారతి, హైదరాబాద్:**

రాష్ట్ర గవర్నర్, సీఎం కేసీఆర్ మధ్య విభేదాలతోనే యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డ్ బిల్లు ఆగిపోయిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. సంగారెడ్డి లో అర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన అనంతరం స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో డా.బి.అర్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన బహుజన విద్యార్థి గర్జన సభకు ముఖ్య అతిథిగా

..మిగతా |2| లో





## ‘మీ రాజకీయం మీరు చేయండి.. నా రాజకీయం నేను చేస్తా’

- బీజేపీలో చేర్చుకోకపోవడంపై చీకోటి ఫైర్..
- కుట్ర రాజకీయాలు చేస్తున్న వాళ్లకు చీకోటి సవాల్
- వాళ్లకు త్వరలోనే గదిలో కూర్చొని ఏడ్చే రోజు తీసుకొస్తా

**హైదరాబాద్,విశాలభారతి:**

బీజేపీలో తనను చేర్చుకోకపోవడంపై క్యాసినో నిర్వాహకుడు చీకోటి ప్రవీణ్ స్పందించారు. మంగళవారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన పరిణామాలు చూసి తమ అభిమానులు నిరుత్సాహపడ్డారని తెలిపారు. తనంటే భయం ఏంటో అర్థమైందని.. ఏ శక్తులు కలిసి పని చేసినా తనను ఏం చేయలేవని స్పష్టం చేశారు. కుట్ర రాజకీయాలు చేస్తున్న వాళ్లకు చీకోటి సవాల్ విసిరారు. వెన్నుపోటు రాజకీయాలు చేయడం తనకి రాదని.. 'మీ రాజకీయం మీరు చేయండి.. నా రాజకీయం నేను చేస్తా' అంటూ ధ్వజమెత్తారు. తనకు జరిగిన పరిణామాలు చూసి సంతోష పడుతున్న వాళ్లకు త్వరలోనే గదిలో కూర్చొని ఏడ్చే రోజు తీసుకొస్తానని హెచ్చరించారు. కాగా, భారతీయ జనతా పార్టీలో చేరేందుకు సన్నద్ధమైన క్యాసినో నిర్వాహకుడు చికోటి ప్రవీణ్‌కు చుక్కెదురైంది. బీజేపీలో చేరడానికి పెద్దఎత్తున తన అనుచరులతో ర్యాలీగా బయల్దేరి నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. కానీ కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. చీకోటి రాకముందే పార్టీ కార్యాలయం నుంచి బయటికి వెళ్లిపోయారు. భారీ హంగు ఆర్భాటంతో వచ్చిన చీకోటి అనుచరులు పడిగాపులు కాసి.. చివరికి ఆగ్రహంతో పార్టీ కార్యాలయం నుంచి వెనుదిరిగారు.

# నారా లోకేష్ తో నేతల భేటీ

**విశాలభారతి, ఏపీ బ్యూరో:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు భేటీ అయ్యారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం నారా లోకేష్ రాజమహేంద్రవరం లోనే ఉండి పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల అంశంతో పాటు, అరెస్టుపై పార్టీ చేపట్టిన నిరసనలపై పార్టీ నేతలతో చర్చించారు. పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు ధర్నా చౌక్ లో కూడా అనుమతించకపోవడం జగన్ నియంత పోకడలకు అద్దం పడుతోందని నారా లోకేష్ అన్నారు. నిరాహార దీక్ష చేసిన వారిపై కూడా హత్యాయత్నం కేసు పెట్టి రిమాండ్ కు పంపిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని లోకేష్ అన్నారు. ఇవన్నీ ప్రభుత్వ బలహీనత, జగన్ భయాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుతో జగన్ తాత్కాలిక ఆనందం పొంది ఉండవచ్చు కానీ...ప్రజలు దీన్ని ఆమోదించే పరిస్థితి లేదని లోకేష్ అన్నారు. చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల్లో అసంతృప్తి, ఆవేదన రోజు రోజుకూ పెరుగుతోందని లోకేష్ అన్నారు. చంద్రబాబు అరెస్టుపై మద్దతు తెలిపిన నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. లోకేష్ బస చేసిన క్యాంప్ కార్యాలయానికి మాజీ మంత్రులు బుచ్చయ్య చౌదరి, అయ్యన్న పాత్రుడు, కళా వెంకట్రావు, చిన రాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎంపి కనకమేడల రవీంద్రలతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపిలు, సీనియర్ నేతలు వచ్చి కలిశారు.

# కిషన్ రెడ్డి దీక్ష భగ్నం

**మొదటిపేజీ తరువాయి**

నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అనంతరం కిషన్రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీక్షకు దిగిన కిషన్రెడ్డిని బలవంతంగా బయటకి తరలించారు. దీంతో కిషన్ని తరలిస్తున్న వాహనాన్ని బీజేపీ శ్రేణులు అడ్డుకున్నారు. వెంటనే పోలీసులు వారిని చెదరగొట్టారు. కాసేపు పోలీసులకు, బీజేపీ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద కిషన్ రెడ్డిని విడిచి పెట్టారు.. ఆయన అక్కడ కూడా దీక్షను కొనసాగిస్తున్నారు.

సాయంత్రం 8 గంటలు దాటిన తరవాత దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీనికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అంగీకరించకపోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులను నిరుద్యోగులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా దీక్ష కొనసాగుతుందని కిషన్ రెడ్డి భీష్మించుకుని కూర్చున్నారు. దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. శాంతియుతంగా దీక్ష కొనసాగుతుంటే.. ఇబ్బందేంటని పోలీసులను ప్రశ్నించారు. సాయంత్రం 8 గంటల వరకే అనుమతి ఉందని పోలీసులు చెప్పగా గురువారం ఉదయం వరకు దీక్ష చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సోనియమ్మ సభకు అడ్డంకులు

**వరంగల్,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ సభకే రాష్ట్రంలో అడ్డంకులు సృష్టిస్తున్నారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ''కిషన్రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా సెప్టెంబర్ 17న వరంగల్‌లో సభ పెడతామన్నారు. కానీ సోనియా గాంధీ అదే రోజు హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిసి అమిత్ షా పర్యటన హైదరాబాద్‌కు మార్చుకున్నారు. పరేడ్ గ్రౌండ్, గచ్చిబౌలి స్టేడియం, తుక్కుగూడలో కూడా సోనియా సభకు అనుమతి ఇవ్వలేదు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సోనియాగాంధీ సభకు అనుమతి ఇవ్వడంలేదు. ప్రభుత్వమే లాంఛనంగా లక్షలాది మందితో స్వాగతం పలకాలి కానీ... ముఖ్యమంత్రి నీచుడు కాబట్టే సభకు అనుమతి ఇవ్వడం లేదు. చివరకు తుక్కగూడ రైతులే ముందుకు వచ్చి సభకు స్వచ్ఛందంగా భూమి ఇచ్చారు. సోనియాగాంధీ సభకు నియోజకవర్గానికి 25 వేల మంది తరలి రావాలి. నాయకులు విభేదాలు పక్కనబెట్టి కార్యకర్తలను సభకు తీసుకురావాలి. కార్యకర్తలను తీసుకురాలేనివారు ఉన్న ఒకటే లేకున్నా ఒకటే. కేసీఆర్ రాక్షసుడు, మోదీ బ్రహ్మరాక్షసుడు. సద్దన్నం తిని, సద్ది కట్టుకుని కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిరండి..'' అని రేవంత్ రెడ్డి కోరారు. ''కేవీపీ.. కేసీఅర్‌తో కలిసిన ఫోటోలు త్వరలోనే విడుదల చేస్తా. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆంధ్రా చిన్నజీయర్ స్వామి కాళ్లదగ్గర తాకట్టు పెట్టారు. తెలంగాణపై చిత్తశుద్ధి ఉంటే అమరవీరుల స్థూపం దగ్గర చర్చకు సిద్ధమా?, తెలంగాణ అమరవీరుల స్థూపం కాంట్రాక్టు కూడా ఆంధ్రా వాళ్లకు ఇచ్చారు. నీ పార్టీలో తెలంగాణ పేరు తీశావ్... తెలంగాణతో నీకేం సంబంధం కేసీఆర్.'' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# టీచర్ల పదోన్నతులు, బదిలీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

- **ఎస్టియూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్**
- **రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి**

**పటాన్ చెరు,విశాలభారతి:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎస్టియూ టీఎస్ కోరింది. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఎస్టియూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీ పర్వత రెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల విషయంలో ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉత్పన్నమై సంఘం దృష్టికి వచ్చిన సమస్యలు అన్నింటిని మంత్రిని వివరించారు. 7 సంవత్సరాలుగా పదోన్నతులు, 8 సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో ఉపాధ్యాయులు మనోవేదన గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం మూడు ఏండ్ల సర్వీస్ పంపించడంతో 2024 మార్చి నుంచి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు రిటైర్మెంట్ అవుతారని చెప్పారు. ఇప్పుడు ప్రక్రియ ఆగితే వారంతా పదోన్నతి పొందకుండా రిటైర్ అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలకు దృష్టిలో పెట్టుకొని ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. తమ విన్నపాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారని సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు.

# కేటీఆర్.. కేసీఆర్ మధ్య గ్యాప్

**మొదటిపేజీ తరువాయి**

చెప్పారు. నల్లగొండ జిల్లా ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం ఎందుకు పూర్తి చేయడం లేదని కోమటిరెడ్డి ప్రశ్నించారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి పవర్ లేని ఓ పవర్ మంత్రి అని, అతని గురించి మాట్లాడే అవసరం లేదన్నారు. కొడుకుకు టికెట్ రాక సుఖేందర్‌రెడ్డికి మెదడు పనిచేయడం లేదని, చిప్ దొబ్బిందన్నారు. తనను తిడితే సీటు రాదని, వెళ్లి కేసీఆర్‌తో తాడో పేడో తేల్చుకోవాలని హితవు పలికారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు లేవన్నారు. ఇప్పటికే తమకు లీడర్ల సంఖ్య ఎక్కువగా ఉందని, కొత్తవారికి అవకాశం లేదన్నారు.

కాంగ్రెస్ పార్టీలోని క్యారెక్టర్ లేని వారిని పార్టీలోకి ఆహ్వానించమని ఎంపీ కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలో మెయిన్ రోడ్డు వేసినంత మాత్రాన అభివృద్ధి జరిగినట్టా అంటూ ప్రశ్నించారు. మంది కొంపలు ముంచుడు అభివృద్ధి అని చెప్పడం బీఆర్ఎస్‌కు అలవాటు అన్నారు. గురువారం నుంచి నల్లగొండలో ప్రచారం మొదలు పెడుతున్నట్లు చెప్పారు. గతంలో కంటే ఎక్కువ ఓట్ల మెజార్టీతో ఉమ్మడి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నల్లగొండలో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని పైకి వైరం నటిస్తూ పరస్పరం సహకరించుకుంటున్నాయని విమర్శించారు. నీరు లేని బావిలో దూకి చావాలంటూ జగదీశ్వర్ రెడ్డిపై కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒట్టే జానయ్య ఉట్టి జానయ్య కాదని, గట్టి జానయ్య అన్నారు. జగదీశ్వర్ రెడ్డికి జానయ్య సినిమా చూపిస్తారని అన్నారు. 17న జరిగే సోనియా గాంధీ విజయభేరి సభకు భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలలో స్థానిక లీడర్లకు కమీషన్లు హైకోర్టుకు వెళ్తామన్నారు. ఒకటో తారీకు జీతాలు వేయలేని ప్రభుత్వం ప్రతిపక్షాలను విమర్శించే స్థాయి ఉందా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఒకటవ తారీఖున పింఛన్లు వచ్చేవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరి సమస్యలు తీరుస్తామన్నారు. ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారని అన్నారు.

# అనాధలం మాక్కూడా దళిత బంధు కావాలి

- **అనాథ అక్కచెల్లెల కెసిఆర్ కి వినతి**
- **రొమ్ము క్యాన్సర్ తో అమ్మ మృతి,**
- **వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంతో తండ్రి మృత్యువాత**



**సూర్యాపేట,విశాలభారతి:** సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు గ్రామానికి చెందిన వంగూరి సంధ్య (20) మరియు వంగూరి దివ్య (19) అనే ఇద్దరు అనాథ అక్క చెల్లెలు 20 సంవత్సరాల లోపు వయసు వారే. ఒకరేమో ఇంటర్ పూర్తి చేసినారు.మరొకరు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నరు. వాళ్లు 8 ఏళ్ళ వయసులో ఉన్నప్పుడు తల్లి వంగూరి రేణుక రొమ్ము క్యాన్సర్ తో చనిపోయింది. దాని తరవాత కొద్ది కాలానికే తండ్రి వంగూరి కిష్టయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం అయ్యాడు. ఆయన అలన పాలన ఈ ఇద్దరు పిల్లలే చూసుకుంటూ ఇద్దరు చదువుకుంటూ కూలిపనులు పనులు చేస్తూనే ఇంతకాలం తండ్రిని సాదుకుంటు వచ్చారు. నెల రోజుల క్రితం(06 ఆగస్ట్ 2023) నాడు తండ్రి కూడా చనిపోయాడు. ఇలా తాము ఇంత చిన్న వయసులోనే తల్లిదద్రులిద్దరూ చనిపోవటం ఆ పిల్లలు తట్టుకోలేకపోతున్నారు. చివరికి తండ్రి అంత్యక్రియలు కూడా సొంత ఖర్చులతో జరపాలేని పేదరికం లో ఉన్న ఆ అక్క చెల్లెలకి మానవత్వం ఉన్న కొంత మంది అండగా నిలిచి కొంత ఆర్థిక సహకారం అందించటం తో తండ్రి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇప్పుడు తమకి ఎవరు లేక ఒంటరిగా మిగిలిపోయామని బోరున విలపిస్తున్నారు.తమకి అస్తి పాస్తులు కూడా ఏమీ లేవని తమ మంచి చెడూ చూసుకునే వారు కూడా ఎవరూ లేకపోవడంతో అమ్మ నాన్న లేని ఇద్దరు అనాథలు అయిన ఈ అక్క చెల్లెళ్ళు ఇద్దరూ తమకు కేసిఆర్ ఏ పెద్దదిక్కు కావాలని తమ కాళ్లపై తాము నిలబడి బ్రతకడానికి,స్వయం ఉపాధినీ ఎంచుకొని తమ జీవనం కొనసాగించటానికి రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఎదుగుదల కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని తమకు ఒక యూనిట్ నీ కేటాయించి కెసిఆర్ గారే తమకు అండగా నిలవాలని కోరుకుంటూ బుధవారం రోజు తమ బాధని పోస్ట్ కార్డు ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఉత్తరం పంపారు.ఎంతో మందికి దళిత బంధు పథకం ద్వారా సహాయపడి వారి బతుకుల్లో మార్పులు తీసుకొచ్చిన కెసిఆర్ అమ్మ నాన్న లేని తమకి కూడా దళిత బంధు పథకం ఇచ్చి అమ్మ నాన్న అన్ని తానే అయ్యి తమ బతుకుల్లో మార్పులు తీసుకురావాలని తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కూడా స్పందించి తమ చెల్లెల లాగా అనుకొని మాపై మానవత్వం చూపి మాకు అన్నలాగ ఉండాలని ఆ పిల్లలు వేడుకుంటున్నారు.



# పూర్తి కానీ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు

- **సెంటిమెంట్ రగిలించి కేసీఆర్ నిరుద్యోగుల ప్రాణాలు బలిగొన్నారు**
- **బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

**హైదరాబాద్,విశాలభారతి:** తెలంగాణ ఉద్యమ సమయంలో యువతకు ఆశలు కల్పించి.. సెంటిమెంట్ రగిలించి సీఎం కేసీఆర్ నిరుద్యోగ యువత ప్రాణాలు బలిగొన్నారని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మండిపడ్డారు. ఇందిరా పార్క్ వద్ద భాజపా చేపట్టిన 24 గంటల నిరాహార దీక్షలో ఆమె పాల్గొన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇచ్చి ప్రశ్నపత్రాలు లీక్ చేశారని.. బాధ్యులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ ఇంకా ఎందుకు నడుస్తుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడీ చేసిన కేసీఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని డీకే అరుణ హెచ్చరించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఒక బోగస్ అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అంచనాలు పెంచి.. అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. పూర్తి కానీ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సిద్ధం అయ్యారని విమర్శించారు.

**ఎన్ని సీట్లు వచ్చినా ప్రభుత్వం బీజేపీదే: అర్వింద్**

దీక్షలో పాల్గొన్న ఎంపీ ధర్మపురి అర్వింద్.. భారాస సర్కారుపై విమర్శలు గుప్పించారు. ''భారాస పాలనలో ఉద్యోగ నోటిఫికేషన్‌లో క్లారిటీ ఉండదు. ఉన్నా.. పరీక్ష సరిగ్గా నిర్వహించరు. నిర్వహించినా.. పేపర్ లీక్ చేస్తారు. కేంద్రం పరీక్ష పెట్టినప్పుడే.. కేసీఆర్ ఇక్కడ పరీక్షలు పెడుతున్నారు. నిరుద్యోగులే పరీక్షలు వాయిదా వేయాలని అడిగేలా ప్లాన్ చేస్తున్నారు. ఇది కేసీఆర్ తెలివి. అందుకే నేను ముందుండి పోరాడుతున్నా. బిడ్డను ఓడించా.. కేసీఆర్‌ను కూడా గద్దె దింపుతా. ఎన్ని సీట్లు వచ్చినా ప్రభుత్వం భాజపాదే. కేంద్రంలో మాములు బుర్రలు లేవు'' అని అర్వింద్ వ్యాఖ్యానించారు.



# కిషన్‌రెడ్డి దీక్షకు భయపడే భగ్నం

- **బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప**
- **కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమని ఫైర్**

**విశాల భారతి, హైదరాబాద్ :** నిరుద్యోగులకు కేసీఆర్ సర్కార్ చేసిన మోసం పై ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై బీజేపీ అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప మండి పడ్డారు. దీక్షను ప్రశాంతంగా జరిపేందుకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకున్నప్పటికీ.. పోలీసులు ఎందుకు భగ్నం చేస్తారని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డి చేస్తున్న దీక్షకు.. తెలంగాణ నిరుద్యోగ యువత నుంచి భారీగా మద్దతు లభించడంతో.. జీర్ణించుకోలేకనే సీఎం కేసీఆర్ పోలీసులను పురమాయించి దీక్ష జరగకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. జెడ్ కేటగిరీ భద్రత ఉన్న వ్యక్తితో పోలీసులు వ్యవహరించే తీరు ఇదేనా? అని ఆయన దుయ్యబట్టారు. పోలీసుల తోపులాటలో.. కిషన్ రెడ్డికి గాయాలయ్యాయని సంగప్ప అన్నారు. పోలీసుల వ్యవహారశైలిపై సంగప్ప ఫైర్ అయ్యారు. ఈ ఘటనలో బీజేపీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలకు కూడా గాయలయ్యాయన్నారు. బీజేపీ చేపడుతున్న శాంతియుత నిరసన ప్రదర్శనను కూడా కేసీఆర్ తట్టుకోలేక పోతున్నాడని సంగప్ప విమర్శించారు. తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో యువత.. కేసీఆర్ కు సరైన సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# గవర్నర్, సీఎం విభేదాలతో బిల్లులు ఆగినయ్

**మొదటిపేజీ తరువాయి**

హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా వర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు చిత్తశుద్ధి లేదన్నారు. వర్సిటీలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలనే కుట్రతోనే విశ్వవిద్యాలయాలను కేసీఆర్ భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. కాకతీయ యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశాల్లో అక్రమాలు జరిగాయని శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థి సంఘాల నేతలపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.బీఆర్ఎస్ నాయకుల ప్రోద్బలంతో వర్సిటీ వీసీ,రిజిస్ట్రార్,డీన్స్ అందరూ కలిసి 75 శాతం పీహెచ్‌డీ అడ్మిషన్లను తమ అనుచరులకు అమ్ముకున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అసెంబ్లీలో ప్రకటించిన కేసీఆర్ కేవలం 5,089 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడమేంటని ప్రశ్నించారు.ఇన్నేళ్ళు డీఎస్సీ నోటిఫికేషన్ ఇయ్యకుండా కాలయాపన చేసి టెట్,డీఎస్సీ ఒకేసారి నిర్వహించడం సరికాదన్నారు. గడచిన పదేళ్లలో కేసీఆర్ ఏ విద్యాసంస్థను సందర్శించలేదన్నారు.మన ఊరు మన బడి పథకం నిధుల్లో 8 వేల కోట్ల కాంట్రాక్టులు మేఘా కంపెనీకి అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టారన్నారని విమర్శించారు.అంగన్‌వాడీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసినపుడు, అంగన్‌వాడీ కార్మికులను ఎందుకు పర్మినెంట చేయడం లేదని ప్రశ్నించారు.

జిల్లా ఇంఛార్జ్ మంత్రిగా ఉన్న హరీష్ రావుకు మైనారిటీ హాస్టల్ లో కనీస వసతులు కల్పించడం లేదన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు రీడింగ్, కోచింగ్ కేంద్రాల కోసం జాంబవ స్టూడెంట్ స్పార్క్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే విద్యా భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రపంచంలోని అగ్రశ్రేణి యూనివర్శిటీల్లో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. యువత కోసం 60 రోజులు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. పండగ సాయన్న నవచేతన యువ సహకార సంఘాలు ఏర్పాటుచేసి రూ.15 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. మాన్యశ్రీ కాన్షిరాం స్ఫూర్తితో యువతను నాయకులుగా తీర్చిదిద్ది వారికి స్థానిక సంస్థల్లో యువతకు 30% రాజకీయ రిజర్వేషన్లు కల్పించి,ప్రభుత్వ శాఖల్లో షాడో మంత్రులుగా నియమిస్తామన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో అర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి డా.బి.అర్.అంబేద్కర్ భవన్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో స్వేరో స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిపాక నవీన్,రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు రాజ్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, మధుకర్,కుమార్ నాయకులు శ్రీధర్, జాన్సన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెను ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి

- **వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

**మహబూబాబాద్, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2022 23 జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిరిజన,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ గారు హాజరై విజేతలను శాలువాతో సన్మానం చేసి, అవార్డులను అందజేశారు.మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి పల్లె ఆదర్శంగా నిలిపేందుకు గౌరవ సీఎం కేసీఆర్ గారు కృషి చేస్తున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా పల్లెల్లో పరిశుభ్రత, పచ్చదం పెరిగింది. గత ప్రభుత్వాలు పల్లెల అభివృద్ధిని పట్టించుకోలేదు. 75 ఏళ్లలో మన ముఖ్యమంత్రి లాగా ఎవరైనా ఆలోచించి ఉంటే భారతదేశంలోని లక్షలాది గ్రామాలు తెలంగాణ పల్లెల లాగా మెరిసిపోతూ ఉండేవి. ఇలాంటి గొప్ప నాయకుడు మనకు ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టం. గతంలో పల్లెల అభివృద్ధికి గత ప్రభుత్వాలు సహకారం అందించేవి కాదు. ప్రత్యేక రాష్ట్రంలో అన్ని వసతులు, అధికారులు అందుబాటులో ఉన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి చెందాలనే సీఎం కేసీఆర్ కల సాకారం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల్లో అద్భుత విజయాలను సాధిస్తూ తెలంగాణ దేశానికే దిక్సూచిలా నిలుస్తుంది. ఇంటింటా మరుగుదొడ్డి, తాగునీరు, తడిచెత్త, పొడిచెత్త, పారిశుధ్యం లాంటి 19 అంశాల్లో సత్తా చాటుతూ ర్యాంకులు సాధిస్తున్నది. పారిశుధ్యం, ఇంటింటా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణాలు, తడిచెత్త, పొడి చెత్త, కంపోస్టు షెడ్లు, సేంద్రియ ఎరువుల తయారీ ఇలా ప్రతి ఒక్క అంశంలో నిర్వహించిన పోటీల్లో నెగ్గుతూ మహబూబాబాద్ జిల్లాలోని 15 గ్రామాలు విజయం సాధించాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం పల్లె ప్రగతి, హరిత హారం లాంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.

# సోనియమ్మ.. ఆన్సర్ మీ

**మొదటిపేజీ తరువాయి**

సభ మహాసభలా కనిపిస్తోందని చెప్పారు. వేరే పార్టీల సభలన్నీ వెలవెల పోతున్నాయన్నారు. కేసీఆర్ తెలంగాణకు సీఎంగా ఉన్నందువల్లనే నీళ్లు నిధులు నియామకాల్లో రాష్ట్రం నెంబర్ 1 గా ఉందన్నారు కవిత. కేసీఆర్ చరిత్ర సృష్టించారని, ఇప్పుడు ఆ చరిత్ర నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ ఆల్రడీ పోడు పట్టాలిచ్చిన తర్వాత, రాహుల్ గాంధీ పట్టాల గురించి మాట్లాడుతున్నారని, ఆయన అప్ డేట్ కాలేదని ఎద్దేవా చేశారు. ఊహకు అందని విధంగా తెలంగాణ అభివృద్ధి చెందుతోంది కాబట్టే ప్రతిపక్షాలు ఉక్కిరి బిక్కరి అవుతున్నాయన్నారు కవిత. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, ఇదే తనకు చివరి అవకాశం అంటూ జీవన్ రెడ్డి ప్రజల ముందుకొస్తారని, ఈసారి కూడా ఆయన అవే మాటలు చెబుతారని, ఆయన్ను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, హైద్రాబాద్ లో కులసంఘాలకు స్థలం ఇచ్చారని, జగిత్యాలలో కూడా ఇవ్వబోతున్నారని, అలాంటి నాయకుడినే మరోసారి ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

**వచ్చేది మనమే, చేసేది మనమే..**

తెలంగాణలో వచ్చేది మన ప్రభుత్వమే, అభివృద్ధి చేసేది మన ప్రభుత్వమే అని చెప్పారు ఎమ్మెల్సీ కవిత.సంజయ్ ని మళ్లీ గెలిపిస్తే అల్లీపూర్ ని మండలం చేస్తామన్నారు. తెలంగాణ అంటే ఇప్పుడు విజయగాధ అని, మళ్ళీ జగిత్యాలలో బీఆర్ఎస్ గెలవాలని, చరిత్ర సృష్టించాలని చెప్పారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మహబూబాబాద్/ తొర్రూరు, విశాల భారతి:** మండలంలోని వెలికట్ట గ్రామంలో రాపాక కలమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పరామర్శించారు అనంతరం ఝాన్సీ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలికట్ట గ్రామ వార్డు సభ్యులు, పబ్బాల రాము, దీకొండ రాధిక సంపత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, గ్రామ ఉపాధ్యక్షులు కనుకుట్ల కుమారస్వామి, వడ్లకొండ యాకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము సోమన్న, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎద్దు కొమురెల్లి, స్టార్ క్యాంపినర్ దీకొండ సంపత్, మండల్ యూత్ నాయకులు వీరమనేని రాజు, పల్లె మహేష్, ముద్రబోయిన మహేష్, అన్నపూరం మధు, చిర్రా అఖిల్, దడిగల యాకన్న, గొల్లపల్లి యాకన్న, వనపర్తి సంతోష్, సీనియర్ నాయకులు బందు శ్రీనివాస్, వనమాల శ్రీను, పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

**కోదాడ, విశాల భారతి:** వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని దుర్గాపురం క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత, నమ్మకంతో, పరిశుభ్రతతో కూడిన రుచికరమైన బిర్యానీ, ఆహార పదార్థాలను విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. యువత తమకున్న నైపుణ్యంతో ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, రెస్టారెంట్ నిర్వాహకులు సైదులు, సాయి కృష్ణ, మోహిని, బిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, శ్రీనివాసరావు, యువత అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ సమస్యలపై విద్యార్థులకు అవగాహన

**చౌటుప్పల్ టౌన్, విశాలభారతి:** ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలలో భాగంగా పాటించవలసిన జాగ్రత్తలపై మల్లికార్జున హై స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎక్కువ వేగంతో ప్రయాణించకూడదని డ్రైవర్ ఖచ్చితంగా బాధ్యతాయుతంగా ఉండి వాహనాన్ని నడపాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని అన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని, వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**మద్దిరాల, విశాల భారతి :** మండల కేంద్రంలోని పోలుమల్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండితురాలుగా పనిచేస్తున్న దంతూరి అంజలి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారం పొందింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు బత్తుల వెంకటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది అని, సమాజ అభివృద్ధి లో , రేపటి తరాన్ని దేశానికి అందించడం లో ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు టి.పూర్ణాచారి, బి రాజ్యలక్ష్మి, సి హెచ్ వెంకన్న, కే. శ్రీలత, కోన వెంకటేశ్వర్లు, మెంత బోయిన సైదులు, సి హెచ్ ప్రవీణ్ కుమార్, గార రాములు, రవీందర్ రెడ్డి, బయ్య దేవేందర్ పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్ట్

- **టీఎన్ఎస్ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్**

**విశాల భారతి, హైదరాబాద్:** టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్లగంతలతో టీఎన్ఎస్ఎఫ్ నాయకుల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారి అరెస్టు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలు అని మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఛార్జ్ షీట్ లో లేని పేరును కావాలని చేర్చి చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ చేశారని దీన్ని తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి చేసిన నాయకుడు దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడిని నిరాధారమైన ఆధారాలతో అరెస్టు చేయడం జగన్మోహన్ రెడ్డి రాక్షస ఆనందానికి నిదర్శమని అన్నారు.. వైసిపి ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారి ప్రాణాలకు హాని కలిగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు గారికి మరియు లోకేష్ బాబు గారి పాదయాత్రకు వస్తున్న ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పిచ్చి పనులు చేస్తున్నాడని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులపై చేస్తున్న దాడులు మానుకోవాలని అదే విధంగా చంద్రబాబు నాయుడు గారిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి అని లేని పక్షంలో తెలంగాణ లో వున్న వైసిపి ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# ఉద్యమకారులను ఆదుకోవాలి ఉద్యమకారులను గుర్తించడం లేదు

- **ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి**
- **ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో సంజయ్ దాస్**




**చిట్యాల, విశాలభారతి:** తెలంగాణ ఉద్యమంలో పార్టీ సీనియర్ నాయకులను ఉద్యమకారులను ఇకనైనా గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని బాల నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుడు జోగు అశోక్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి తెలంగాణ ఉద్యమం కోసం, ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ఎంతోమంది ఉద్యమకారులు పార్టీ సీనియర్లు త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యమంలో బడుగు బలహీన వర్గాలు దళితులు ఎక్కువమంది కార్యకర్తలు పాల్గొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఉద్యమ కేసుల్లో జైలుకెళ్లారని, జైల్లోనే నిరాహార దీక్ష చేసిన చరిత్ర ఉందని అన్నారు. పార్టీ కార్యక్రమాలకు గాని ప్రభుత్వ పథకాల కార్యక్రమాలకు గాని ఏ ఉద్యమకారులకు ఆహ్వానం అందడం లేదని ఇకనైనా ఆహ్వానించాలని ఆయన కోరారు. ఉద్యమకారులు పార్టీకి వెన్నుముక లాంటివారని ఎటువంటి స్వార్థం కల్మషం లేకుండా తెలంగాణ కోసం వాళ్ళ జీవితాన్ని ధారపోసి కష్టపడ్డారని ఆ కష్టాన్ని ఇకనైనా గుర్తించాలని కోరారు. రాష్ట్ర మంత్రి జగదీష్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గం లోని ఉద్యమకారులను పిలిపించుకొని వారి బాగోగులను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యల మీద పార్టీలో జరుగుతున్న పరిణామాల మీద ఫిర్యాదు చేస్తామన్నారు. ఉద్యమకారుల విషయంలో స్థానిక ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం ఇస్తూ ఉద్యమకారులను పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకుండా చేస్తున్న వారిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం విషయంలో పార్టీ గాని, మంత్రి జగదీశ్ రెడ్డి గానీ ఎంతో చేశారని ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ విడుతున్నారు కానీ ఆయన వెంట తెలంగాణ ఉద్యమకారులు ఎవరు పోరని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తారని. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు నరసింహారెడ్డి, కొల్లోజు శ్రీనివాస్, గోపగోని నరసింహ గౌడ్, కూనూరు శంకర్ గౌడ్, ఓర్సు వెంకటేశ్వర్లు, వెల్దుర్తి రాజు, గుంటూజు శ్రవణ్ చారి, బింగిలింగస్వామి, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడు కంచర్ల హర్షవర్ధన్ రెడ్డికి సన్మానం

**చౌటుప్పల్ టౌన్ , విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన తాళ్ల సింగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్ రెడ్డిని గ్రామ మాజీ సర్పంచ్ సుర్వి నరసింహ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ మా ఊరి పాఠశాల ఉపాధ్యాయులు ఇద్దరు రాష్ట్రస్థాయిలో అవార్డుకు ఎన్నిక కావడంతో ఆయన హర్ష వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేద విద్యార్థులు అయినందున వారికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి చాలా అభినందన మైనది వీరు నిజమైన సమాజ నిర్మాణ కర్తలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జంపాల కవిత కృష్ణ గ్రామ పెద్దలు కోసం భాస్కర్ రెడ్డి నల్ల అంజయ్య దోనకొండ కృష్ణ బొంగు యాదయ్య వల్ల గణేష్ సుంక బోని దాసు బాలయ్య సుక్క సుదర్శన్ బి ప్రవీణ్ ఉడుతల నరసింహ ఎం శ్రీశైలం సుక్క కిష్టయ్య డి పాండు డీలర్ శ్రీను బాతరాజు మారయ్య సిరి స్వామి డి పెంటయ్య గార్లు తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు రేగటి రాజిరెడ్డి సుర్వికీర్తి బొంగు ప్రియాంక మట్టిపల్లి సాలమ్మ మహేష్ పాల్గొన్నారు.

## టెట్ ఎగ్జామ్ రాసి అభ్యర్థులకు సౌకర్యాలు కల్పించాలి

- **మున్సిపల్ కమిషనర్ సరస్వతి**



**విశాల భారతి: తొర్రూర్** మున్సిపాలిటీ పరిధిలోని టెట్ ఎగ్జామ్ సెంటర్లను మున్సిపల్ కమిషనర్ సరస్వతి టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు శానిటేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 15వ తారీఖున జరిగే టెట్ ఎగ్జామ్ తొర్రూర్ నందు రెండు సెంటర్లలో ఎగ్జామ్ నిర్వహణ జరుగుతుందని కావున టెట్ రాసే అభ్యర్థులు అందరూ తమకు కేటాయించిన సెంటర్ల యందు హాజరు కావాలన్నారు. శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెంటర్ యందు . అభ్యర్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు.. కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి హెల్త్ అసిస్టెంట్ రాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్

- **సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు**
- **జిల్లా అధ్యక్షురాలు తాందారి మల్లిక**



**రామన్నపేట, విశాల భారతి :** మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేస్తూ జీఓ జారీ చేసిన సీఎం కెసిఆర్ కు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు తాందారి మల్లిక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 3989 మంది మినీ అంగన్వాడీ టీచర్లను ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేసి, కేంద్రానికి అప్గ్రేడ్ జీఓ ను పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. దీనికి సహకరించిన మంత్రి సత్యవతి రాథోడ్ ,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. లకు యాదాద్రి భువనగిరి జిల్లా తరపున కృతజ్ఞతలు తెలిపారు.. టీచర్ విధులు, ఆయా విధులు రెండు నిర్వర్తిస్తూ అదనంగా ప్రభుత్వం అప్పజెప్పే బి ఎల్ ఓ డ్యూటీ, ఎన్ హెచ్ డి పల్స్ పోలియో లాంటి ఎన్నో పనులు చేస్తూ కష్టాలను ఎదుర్కొన్నామని, ప్రభుత్వం గుర్తించి మెయిన్ అంగన్వాడీ లుగా అప్గ్రేడ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆయుష్‌యూనిట్ల సమస్యలు పరిష్కరించండి

- **టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేన్**



**విశాల భారతి, హైదరాబాద్:** ఆయుష్‌యూనిట్ల సమస్యలు పరిష్కరించాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ముజీబ్‌హుస్సేన్ ఆయుష్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ హరిచందన ను కోరారు. బుధవారం ఆమె కార్యాలయానికి వెళ్లిన ముజీబ్‌హుస్సేనీ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయుష్‌శాఖ డైరెక్టర్ హరిచందన స్పందిస్తూ అన్ని సమస్యలకు పరిష్కారం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు బొల్లిగిద్ద శంకర్, ఆయుష్ ప్రెసిడెంట్ టీఎన్‌చారి , లక్ష్మణ్, సెక్రటరీ, టి.సందీప్, కోశాధికారి సతీష్, వి.ప్రెసిడెంట్ , సుధాకర్, ఇస్మాయిల్, విశాల్, సుకేష్, విజయశ్రీ, రమణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం దృష్టి

**మహబూబాబాద్ /తొర్రూరు, విశాల భారతి:** ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భవ్ పథకాన్ని ప్రవేశపెట్టగా వర్చువల్ పద్ధతిలో జరిగిన కార్యక్రమం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది తిలకించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాట్లాడుతూ.. సీఎం చంద్రశేఖర్‌రావు మార్గనిర్దేశనంలో అమలు చేస్తున్న విప్లవాత్మక ఆరోగ్య పథకాలు, వినూత్న కార్యక్రమాలు, మానవీయ పథకాలు ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయన్నారు. క్షేత్రస్థాయిలో పల్లె దవాఖానలు, సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలు ఉత్తమ సేవలు అందించి రోగాలు ముదరకముందే చికిత్స అందిస్తుండగా.. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటుతో స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకంలో తెలంగాణ రాష్ట్రం చేరిందన్నారు. కొన్ని కేసులు ఆరోగ్య శ్రీలో కవర్ కానివి... ఆయుష్మాన్ భారత్ కింద కవర్ అయ్యాయన్నారు. విస్తృత ప్రయోజనాల రీత్యా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య శ్రీ కలిపి అమలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఆయుష్మాన్ భారత్ కింద రాని కేసులకు అయ్యే మొత్తాన్ని కలిపి అమలు చేసేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మీరాజ్, డాక్టర్ మానస, ఆయుర్వేద వైద్యాధికారి నిరంజనీ జకోటియా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తిట్లు కావాలంటే కాంగ్రెస్‌కు.. కిట్లు కావాలంటే కేసీఆర్‌కు ఓటేయండి

**- మంత్రి హరీశ్ రావు**



**హైదరాబాద్, విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను నమ్ముకుంటే.. భాజపా జమిలి ఎన్నికలను నమ్ముకుందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌తో కలిసి బహిరంగ సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, భాజపాలపై హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో ఎవరిని అడిగినా హ్యాట్రిక్ కేసీఆర్‌దే అంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్, భాజపా ఎన్ని కుట్రలు చేసినా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేశాం. కాంగ్రెస్ రోజుకో మేనిఫెస్టో రోజుకో డిక్లరేషన్ ఇస్తున్నారు. 50 ఏళ్లు ప్రభుత్వంలో ఉన్న వారు ఏం చేయలేకపోయారు. కేసీఆర్ ఏం చెప్పారో అది చేసి చూపించారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా రైతు బంధు, రైతు బీమా ఇచ్చారు. కాంగ్రెస్ అబద్ధాలు కావాలో, కేసీఆర్ ఇచ్చే రైతు బంధు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలి. తిట్లు కావాలంటే కాంగ్రెస్‌కు, కిట్లు కావాలంటే కేసీఆర్‌కు ఓట్లు వేయాలి. త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తీసుకువచ్చి గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తాం' అని మంత్రి హరీశ్ రావు తెలిపారు

## విజయభేరి సభకు బాధ్యతగా తరలిరావాలి

- **టీపీసీసీ మెంబర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నేత మర్రి నిరంజన్‌రెడ్డి**



**విశాల భారతి, హైదరాబాద్:** సెప్టెంబర్ 17న తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్‌శ్రేణులు తరలిరావాలని టీపీసీసీ మెంబర్ , ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నేత మర్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జరిగే ఈ మీటింగ్‌కు తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కలను సాకారం చేసిన దేవత సోనియా గాంధీ హాజరవ్వుతుండడంతో ఆ మహానాయకురాలికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వచ్చి స్వాగతం పలకాలన్నారు. సభలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు పలు డిక్లరేషన్లు పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ప్రకటిస్తారని, ఇవి తెలంగాణ భవిష్యత్‌ను మార్చే పునాది రాళ్లు అవుతాయని చెప్పారు.




# కేసీఆర్ నాయకత్వంలోనే సమగ్రాభివృద్ధి

■ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నల్లగొండ, విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోనే గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరిగిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామపంచాయతీ కి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు రావడంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జడ్పి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలని మరింత అభివృద్ధి చెందాయని పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ కర్ణన్, చిట్యాల జడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా మొగులయ్య

**దేవరుప్పుల విశాల భారతి:** మండలం,కామారెడ్డి గూడెం ఎస్సీకాలనీలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు పడమటింటి. నర్సింహా మాదిగ, మండల ఇంచార్జ్ రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీని నిర్వహించగా చింత. మొగులయ్యను ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షునిగా, చింత.అశోక్ ఉపాధ్యక్షుడిగా,చింత.వంశీ ప్రధాన కార్యదర్శిగా,చింత.సాగర్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ. రాజు,చింత. ఉపేందర్, కొంగరి. ఉమేష్,చింత. నిఖిల్,చింత. ఉపేందర్, చింత. శేఖర్, చింత. ప్రసాద్, చింత. యాకన్నా, చిందేటి. పరశురాములు,చింత. ఉపేందర్, చింత. ఉమేష్,చింత. అఖిల్, చింత. ప్రవీణ్, చింత.బంటి, చింత.సాగర్, ఎమ్మార్పీఎస్ మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కురుమ సంఘం భవనానికి రూ. 10 లక్షలు మంజూరు

**దేవరుప్పుల విశాల భారతి:**పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల మండలం,సింగరాజు పల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన కురుమ సామాజిక భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. హైదరాబాద్ లో మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు ఆయనను కలిసిన కురుమ సంఘ నాయకులు .ఈ సందర్భంగా వారు యాదవ సంఘానికి గొర్రెల యూనిట్ల రెండో విడత పంపిణీ,కమ్యూనిటీ హాలు నిర్మాణానికి అభ్యర్ధన అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ వెంటనే వారికి రూ .10 లక్షలు మంజూరు చేయడమే కాక త్వరలోనే గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగరాజు పల్లి కురుమ సంఘం నాయకులు,కురుమలు, పాల్గొన్నారు.



# డెంగ్యూ జ్వరంపై ప్రజలు అలర్ట్‌గా ఉండాలి'

**చిట్యాల, విశాల భారతి:** డెంగ్యూ జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ 9వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ఆధ్వర్యం లో స్థానిక వైద్యాధికారి డా. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఇంటి వద్ద టైర్లలో, చిన్నపాటి గుంటలలో వర్షపు నీరు కూడా నిల్వ లేకుండా చూడాలని అన్నారు. డెంగ్యు వ్యాధి సోకినవారు ప్రైవేటు ఆసుపత్రులకన్నా ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందాలని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు జగిని బిక్షం రెడ్డి, దాసరి నర్సింహా, చిత్రగంటి ప్రవీణ్,చింతపెల్లి బిక్షం, కంబంపాటి నర్సింహా, శేఖర్, అగు అశోక్, ఎ ఎన్ ఎం సరళ, ఆశావర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ఘన నివాళి



**మునగాల, విశాల భారతి:**తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని సాయిధ పోరాట అమరవీరుడు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు. అనంతరం రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మమ్మని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా శాలవాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పేద ప్రజల అండగా ఉంటూ ఎంతో మందికి పేదలకు వేల ఎకరాల భూములు పంచిపెట్టిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉజ్జయిని రత్నాకర్ రావు, గన్న చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సిపిఐ జిల్లా నాయకులు మండల వెంకటేశ్వర్లు, కొండా కోటయ్య, సిహెచ్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.



## పీఎస్‌లకు ఉత్తర్వుల కాపీలు అందజేత

**దేవరుప్పుల, విశాల భారతి:**మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పోస్టులను గ్రేడ్ 4 పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతులు పొందిన ప్రభుత్వ ఉత్తర్వులను పంచాయితీ కార్యదర్శులకు అందించిన దేవరుప్పుల మండల ఎంపీపీ బస్వ సావిత్రి,ఎంపిడిఓ తాటి సురేష్.ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కార్యదర్శులు పాల్గొని వారిని గ్రేడ్ 4 కార్యదర్శులుగా ఉత్తర్వులు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేద్దాం

■ టీపీసీసీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ మెంబర్ డాక్టర్ బైకని లింగంయాదవ్



**విశాల భారతి, హైదరాబాద్:** టీపీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 17న తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ మెంబర్ డాక్టర్ బైకాని లింగం యాదవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం డాక్టర్ లింగం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా విజయభేరి బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలంతా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తున్నారని రానున్న సెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అన్నారు. విజయభేరి బహిరంగ సభకు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ హాజరవుతున్నారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమానంగా ఇవ్వాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. విజయభేరి బహిరంగ సభలో తెలంగాణలోని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజలకు భరోసా కల్పించేందుకు డిక్లరేషన్ ను ప్రకటించడం జరుగుతుందన్నారు.



# దేవుని గుట్ట తండా కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీను నాయక్

**దేవరుప్పుల విశాల భారతి:**డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అధ్వర్యంలో దేవరుప్పుల మండలం,దేవుని గుట్ట తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.గ్రామ అధ్యక్షుడిగా ధారావత్ శ్రీను నాయక్,ఉపాధ్యక్షుడుగా బానోత్ రమేశ్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్,సహాయ కార్యదర్శిగా రమేశ్,కోశాధికారిగా శంకర్,యూత్ అధ్యక్షుడుగా బానోత్ నర్సింహ, ఉపాధ్యక్షుడుగా శ్రీను,సలహాదారుడిగా సక్రు,రాజన్న, కుమార్,నర్సింహగా నియామకం అయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా సజ్జన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేందర్,గ్రామ సీనియర్ నాయకులు సక్రు, రమేష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ దుకాణం ప్రారంభించిన సర్పంచ్

**మునగాల, విశాల భారతి:** మండల పరిధిలోని రేపాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును స్థానిక సర్పంచ్ పల్లి రమణ వీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేషన్ డీలర్ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సకాలంలో రేషన్ అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు గొల్లపూడి శ్రీనివాస్, రేషన్ డీలర్ మాచర్ల వాణి, రామ లింగయ్య, గ్రామ పెద్దలు గోగిరెడ్డి వెంకటరెడ్డి, చిట్యాల నర్సిరెడ్డి, పొనుగోటి రంగా, పేరెల్లి వెంకన్న, సారిక పెద్దరామయ్య, గుండు దేవదాసు, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు రిజర్వేషన్ కల్పించాలి

**మునగాల, విశాల భారతి:**అక్టోబర్ 1న ఉద్యమకారుల సమ్మేళనం గద్దర్ అన్న యాదిలో సంస్మరణ సభకు తరలి రావాలి అని ఉద్యమకారులు ఏకం కావాలి అని ఉద్యమకారులను గుర్తించిన రాజకీయపక్షాలకే భవిష్యత్తులో మనుగడ ఉంటుందని ఓయు జేఏసి నాయకులు కందుల మధు, టి ఎస్ యు ఓయూ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్ అన్నారు. గద్దర్ అన్న యాదిలో సభకు యువత కదం తొక్కాలి అని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆకుపాములలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ కోసం తొలి దశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించిన రాజకీయపక్షాలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ప్రజా సంఘాలు ఉద్యమకారులను గుర్తించే రాజకీయ పక్షాలు అక్టోబర్ 1న జరగబోయే గద్దర్ అన్న యాదిలో సభలో భాగస్వాములు కావాలన్నారు. అమరుడు ఆకుపాముల విదార్థి నాయకుడు బాలేబోయిన బ్రహ్మం తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసాడని అయన పోరాటానికి చిహ్నంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ పోలంపల్లి బాబు, పోలంపల్లి సైదులు, శ్రీను, కేశగాని ఉపేందర్, మధు, రమేష్ రెడ్డి, కాసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చింత చంద్రయ్యకు నివాళి

**దేవరుప్పుల, విశాల భారతి:**మండలం,కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ తండ్రి చింత చంద్రయ్య దశదిన కర్మ నేడు జరుగగా ఈ కార్యక్రమంలో పాల్గొని చింత చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి. పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దగాని సోమయ్య, పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్, సౌద రమేష్,శివరాజ్ యాదవ్,జాయింట్ కన్వీనర్ కోటేశ్వరరావు ,దామోదర్ రెడ్డి, దేవరుప్పుల మండల అధ్యక్షులు భాగాల నవీన్ రెడ్డి, రాయపర్తి మండల అధ్యక్షుడు రవి, సీనియర్ నాయకులు నరేందర్,భాస్కర్,గణేష్, నర్సింహ చారి.రాజు,కోట వినోద్,ప్రశాంత్,శ్రీను నాయక్,గణేష్, తదితరులు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల, విశాల భారతి :** మండలం, సింగరాజుపల్లి, బంజర గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ అధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి. రాష్ట్రంలో కేసీఆర్,పాలకుర్తి నియోజక వర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.పార్టీలో కొత్త, పాత అనే తేడా లేకుండా అందరికీ తగిన గౌరవం దక్కుతుందని,బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై, సిఎం కేసిఆర్ హాట్రిక్ కై గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని,పాలకుర్తి నియోజక వర్గంలో మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, సినియర్ నాయకులు విక్రమ్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ లింగాల రమేశ్ రెడ్డి,జోగు సోమనర్సయ్య, కోతి ప్రవీణ్, పాలకుర్తి నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు,మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# 'దళిత బంధులోను కుల వివక్షతే'

**నూతనకల్, విశాల భారతి:** కుల వివక్షతను వీడి అర్హులైన అందరికీ దళిత బంధు ఇవ్వాలని మండల పరిధిలోని పెదనేమీల, గ్రామనీకి చెందిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన దళితులు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ధర్నా నిర్వహించి ఎంపీడీవో ఇందిర కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదనేమిల గ్రామానికి దళిత బంధు పథకంలో భాగంగా 11 యూనిట్ల మంజూరు కాగా మాల సామాజికనికిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇండ్లు, పంట పొలాలు ,ఆస్తులు ఉన్నవారికి 9 యూనిట్లు కేటాయించగా, ఒక్క యూనిట్ మాదిగ సామాజిక వర్గం , మరొక యూనిట్ ఇతర సామాజిక వర్గానికి మాత్రమే కేటాయించడం పట్ల కుల వివక్షత నిరూపించారని అన్నారు. గ్రామంలో మాదిగ సామాజిక వర్గం ,మాల సామాజిక వర్గం కుటుంబాలు సమానంగా ఉన్నప్పటికీ ఒక సామాజిక వర్గానికి చెందిన వారికి దళిత బంధు కేటాయించడం పట్ల కుల వివక్షత చూపించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు .వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి అర్హత గ ల వారికి దళిత బంధువును లబ్ధిదారులకు చేకూర్చాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క దళితునికి దళిత బందును ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో. రాంబాబు,వినయ్,సందీప్, మహేష్ ,కనకం రాజాలు, కనకం శ్రీను, కనకం ప్రభాకర్ వరుణ్,మల్లేష్,శ్రీను,అమర్నాథ్,అనిల్,వికెష్,వివేక్,మధు,చింటూ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రారంభించిన నిత్య అన్నదానం కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ మున్సిపల్, ఆర్మూర్, ఆలూర్, నందిపేట్, డొంకేశ్వర్, మాక్లూర్ మండలాల్లోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఆర్మూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తుంటారని.. అలా పనుల కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకూడదని.. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే నిర్వహించారు. దీని పట్ల ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మల్యాల నర్సారెడ్డి, చేపూర్ షాహిద్, మీరా శ్రావణ్, అగ్గు క్రాంతి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖాన ప్రారంభం

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా బస్తీ దవాఖానను డాక్టర్ షాభిరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి మేల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ షాభిరుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ వసంత్ కుమార్,



సూపర్ వైజర్ లక్ష్మీ, ఏఎన్ఎం ప్రసన్నలక్ష్మీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిఐ బద్యానాథ్ చౌహన్ కు ఘన సన్మానం

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని మండలాలను గుడుంబా రహిత ప్రాంతాలుగా మార్చాలని జడ్పీటీసీ దశరథ్ నాయక్, డిసిసిపి డైరెక్టర్, పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్ అన్నారు. బుధవారము ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ బద్యానాథ్ చౌహన్ ను వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్బంగా బెల్లంతో చేసే వినాయక బెల్లం తాళికలు కోసం 3రోజులు బెల్లం సరఫరాకు అనుమతి ఇవ్వాలని కోరారు. సీఐ సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్య, చరికొండ సర్పంచ్ నర్సింహా, మర్రిపల్లి సర్పంచ్ జంగయ్య గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ లయక్ అలీ, ముద్విన్ ఉపసర్పంచ్ వినోద్, నాయకులు సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**మహబూబాబాద్/ కురవి, విశాల భారతి :** అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యల పట్ల ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి సమస్యలను పరిష్కరించేలా సానుకూల చర్చలు జరపాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలో మూడవ రోజు ఏఐటీయూసీ, సీఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ సమ్మె కేంద్రాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేసి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అంగన్వాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి నెలకు 26 వేల వేతనం చెల్లించాలని, న్యాయమైన తదితర డిమాండ్స్ ను పరిగణలోకి తీసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ అధికారులకు చేదోడువాదోడుగా ఉంటూ ఎన్నికల సంబంధ విధులు నిర్వర్తించే అంగన్వాడీల పట్ల ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని, సమస్యలు పరిష్కరించే వరకు మీరు చేసే పోరాటాలకు సి.పి.ఐ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మల్లె పాక యాకన్న, పోలేపాక వెంకన్న, అంగన్వాడి వర్కర్స్ జిల్లా నాయకురాలు సరోజన తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కృపాసనం మినిస్ట్రీస్ ఐదో వార్షిక దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల పట్టణం భీమా గార్డెన్స్ లో పాస్టర్ మురళీ మాలతి ఆధ్వర్యంలో కృపాసనం మినిస్ట్రీస్ ఐదవ వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాస్టర్ జాన్ ప్రవీణ్ బేతెలేం మినిస్టర్స్ హైదరాబాద్ పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అభివృద్ధి చెందాలని పాస్టర్ జాన్ ప్రవీణ్, పాస్టర్ మురళి మాలతి ప్రేయర్ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.





## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి వేముల

- ఫుడ్ పాయిజన్ కావడానికి గల కారణాలపై ఆరా
- పునరావృతం అయితే కఠిన చర్యలు

**బాల్కొండ, విశాల భారతి:** కలుషిత ఆహారంతో విద్యార్థినులు అస్వస్థకు గురవ్వడంతో భీమ్‌గల్ కస్తూరిబా గాంధీ పాఠశాలను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పాఠశాలలోని పరిసరాలు, కిచెన్, స్టోర్ రూమ్, బాత్రూమ్స్ లు, విద్యార్థినుల తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్నీ నేను పరిష్కరిస్తాను మీరు బాగా చదువుకోవాలని విద్యార్థినులకు మంత్రి భరోసా కల్పించారు. ఫుడ్ పాయిజన్ కావడానికి గల కారణాలపై అధికారులను ఆరా తీశారు. ఇట్లాంటి ఘటనలు భవిష్యత్ లో పునరావృతం అయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సీఎం కేసిఆర్ ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్య, వసతి, పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ సభకు తరలిన నాయకులు

**సైదాపూర్, విశాల భారతి:** ఎమ్మెల్యే సతీష్ కుమార్ పిలుపు మేరకు హుస్నాబాద్ లో జరిగనున్న బహిరంగ సభకు సైదాపూర్ మండలంలోని పలు గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు భారీగా వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పైడిమల్ల తిరుపతి గౌడ్, గడ్డం అబ్బయ్య, సమ్మిరెడ్డి, ఏనమల్ల రమేష్, శ్రీకాంత్, మోకిడి తిరుపతి, దోకిడి తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ఆమనగల్లు, విశాల భారతి :** అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయం సమీపంలో నిర్వహిస్తున్న సమ్మె 3 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలనికనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్స్ కు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని, ఇలా 25 ప్రధానమైన డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనసూయమ్మ, పద్మ, అలివేలు, రాజ్యలక్ష్మి, సంధ్య, లక్ష్మమ్మ, శాంతమ్మ, కే. అలివేలు, రజిత, నాగశిరోపాణి, స్వరూప, సువర్ణ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ప్రధాని మోదీకి విశేష స్పందన

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన 60మంది ముదిరాజ్ యువకులు పార్టీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం నాగంపేట్, రెంజర్ల గ్రామాలలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై యువకులు పార్టీలో చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాగర్, రవి, మాసయ్య, రాజేందర్, నర్సింలు, గణేష్, ధనరాజ్, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీవీహెచ్‌పీఎస్ మండలాధ్యక్షుడిగా ముత్యాలు నియామకం



**నడిగూడెం, విశాల భారతి :** భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండలాధ్యక్షుడిగా మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన మిట్టగనుపుల ముత్యాలు ను ఎన్నిక చేసినట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మిట్టగనుపుల ముత్యాలు మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా నాయకులు కొలిపాక కృష్ణమూర్తి జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ మండలంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితిని బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.





## పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**ధర్పల్లి, విశాలభారతి:** తెలంగాణ ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర రెండు మండలాలకు కలిపి పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని.. ఈ అవకాశాన్ని కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని టిఎస్ఆర్టీసీw ఛైర్మన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటిసి సభ్యులు బాజిరెడ్డి జగన్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి రెండు మండలాలు, 54 గ్రామాలకు కలిపి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తారని ఆయన అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో అదనపు గదులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారిక రెడ్డి, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, తాసిల్దార్ బి.మాలతి, ఎంపీడీవో లక్ష్మణ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మైపాల్ యాదవ్, రైతుబంధు అధ్యక్షులు రాజ్ పాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కమిషనర్

**బెల్లంపల్లి, విశాల భారతి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి (ఐపీఎస్) సందర్శించి పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి క్రమశిక్షణగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, పోలీసుస్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్లలో 5S ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టికాల్స్ గురించి కోర్ట్ డ్యూటీ , రిసెప్షన్ , BC / పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్ లోని వివరాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 కాల్ వచ్చినప్పుడు సంఘటన స్థలంకు వెళ్ళడానికి పట్టే సమయంలను బ్లూ క్లోట్స్ సిబ్బంది ట్యాబ్ లలో చెక్ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే కేసుల సంబంధించి వివరాలను, పోలీస్ స్టేషన్ పరిధి , తరుచు ఉండే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డిసీపీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, బెల్లంపల్లి రూరల్ సిఐ రాజ్ కుమార్ గౌడ్, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ రవి కుమార్ హాజరు అయినారు.



## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య

**చండూర్, విశాల భారతి :** అంగన్వాడీ లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఆఫీస్ ఎదుట చేస్తున్న అంగన్‌వాడీల సమ్మె మూడో రోజుకు చేరింది. బుధవారం సమ్మెలో పాల్గొన్న రామలింగయ్య వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం సమస్యలకు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్చిన్నం చేయాలనుకోవడం తగదన్నారు. 48 ఏండ్లుగా ఐసీడీఎస్ లో గౌరవ వేతనం పేరుతో పాలకులు వెట్టి చాకిరి చేయిస్తూ మహిళల శ్రమను దోచుకుంటున్నారన్నారు. భద్రత లేని బతుకులు, చాలీ చాలని వేతనాలతో మహిళలు ఇంకా ఎన్నేండ్లు పనిచేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం అంగన్‌వాడీలతో చర్చలు జరిపి హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, గంట రమేష్, సీహెచ్ ఊషయ్య, ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు గడ్డం నవీన్, అంగన్‌వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, సునీత, శోభ, పార్వతమ్మ, సునీత, విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## పీ హెచ్ సీని సందర్శించిన భూక్యా తార ప్రసాద్

**పినపాక, విశాల భారతి :** పినపాక మండలం జానంపేట గ్రామ పంచాయితీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం బీజేపీ మాజీ జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్యా తారప్రసాద్ సందర్శించారు. అనంతరం ఇన్ పేషంట్ గా ఉండి, జ్వరాలతో బాధ పడుతూ చికిత్స పొందుతూ ఉన్న రోగులను, డాక్టర్ శృతి తో కలిసి పరామర్శించి, పాలు బ్రెడ్ లను పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బిజేపీ మాజీ జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు భూక్యా తారప్రసాద్ మాట్లాడుతూ, పినపాక నియోజక వర్గ వ్యాప్తంగా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలతో ప్రజలు బాధ పడుతూ ఉన్నారని, అశ్వాపురం, కరకగూడేం, మండలాలలో ప్రజలు ప్రాణాలను సైతం కోల్పోయారని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య పరంగా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ రోగాల పట్ల అవగాహన కల్పించాలని వారు కోరారు. అలాగే ప్రస్తుతం ఉన్న హాస్పిటల్ భవనం పురాతనమైనది ఉన్న భవనాన్ని నవీకరణ చేయడంతో పాటు, నూతన భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ధూళిపుడి, శివ ప్రసాద్,బిజేపీ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి బిర. రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



## ధరలు తగ్గించకపోతే ప్రభుత్వాలను గద్దె దింపడం ఖాయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు

**మోతె, విశాల భారతి:** ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నికల స్టంట్లు వేయకుండా పెరుగుతున్న ధరలు తగ్గించకపోతే ప్రజలే కేసీఆర్, మోడీ ను దింపడం ఖాయం అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టి పెల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రావి పహాడ్, బిఖ్యా తండా గ్రామాలలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోజు రోజుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోరంత తగ్గించి ఎన్నికల సమయంలో ప్రజల్ని మోసం చేయాలని ప్రయత్నం నడుస్తుంది అని ఆరోపించారు. దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో మోడీ ప్రభుత్వం వుందని, దేశంలోని అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్మి దేశభక్తి చెప్పడం దొంగే దొంగా అన్నట్లు వుంది అని ఆరోపించారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతి రోజూ మాటలతో కాలం నడిపిస్తూరని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు కూడా రాష్ట్ర ప్రభుత్వం తగ్గించవచ్చు అని , ఆ పని చేయకుండా తెలంగాణ ప్రభుత్వం కూడా ధరలు తగ్గించడం లేదు అని విమర్శించారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరిసే విధంగా నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ పెరిగిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ నితమోడీ ప్రభుత్వం వచ్చి నతర్వాత దేశంలో అనేక మత కలహాలు కుల కొట్లాటలు ప్రాంతీయ విభేదాలతో ప్రజలను రెచ్చగొట్టి ఘర్షణలకు దారి తీసే విధంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమ గాని మల్లయ్య, బానోతు లచ్చి రామ్ నాయక్,రావి పహాడ్ గ్రామ కార్యదర్శి కుంచం గోపయ్య, బిక్క తండా గ్రామ కార్యదర్శి బానోతు కిషన్ నాయక్, నాయకులు వెలుగు మధు చేగువేరా, బాపనపల్లి నాగయ్య, బానోత్ చంద్రు నాయక్, ములకలపల్లి మల్సూరు, కుంచం రాములు, ఎర్రబోయిన మల్సూరు, బానోతు శంకర్ నాయక్,నాగయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక గ్రామ బోనాలు

**ఆమనగల్లు, విశాల భారతి:**బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక, అమ్మవారికి బోనం పెడితే మంచి జరుగుతుందని ఆనాటి నుంచి వస్తున్న సంప్రదాయం అని కాంగ్రెస్ టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మైసిగండి మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, సర్పంచ్ తులసిరామ్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, పుల్లయ్య గౌడ్, శ్రీరాములు గౌడ్, శేషయ్య గౌడ్, బాలయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, నర్సింహా గౌడ్, జంగయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, రమేష్ గౌడ్, మహేష్ గౌడ్, రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కార్మికులకు మద్దతు తెలిపిన ప్రకాష్ రాథోడ్

నారాయణఖేడ్, విశాల భారతి:నారాయణఖేడ్ RDO కార్యాలయం ముందు అంగన్వాడి కార్మికులు చేస్తున్న ధర్నాకు బీఎంపి పార్టీ ఎల్ LHPS రాష్ట్ర వర్కింగ్ ప్రకాష్ రాథోడ్ మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 70000 మంది అంగన్వాడి ఉద్యోగస్తులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలి.. అదే విధంగా వారికి పింఛన్ తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో LHPS నియోజవర్గం ప్రధాన కార్యదర్శి వినోద్ రాథోడ్, ఉపాధ్యక్షులు రవి నాయక్, నాయకులు సుభాష్, సురేష్, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోరంపల్లి బంజరలో 'గడప గడపకు బీఎస్పీ'

**బూర్గంపహాడ్, విశాల భారతి :** బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు గత పది రోజులుగా పినపాక నియోజక వర్గం లోని అన్నీ మండలాల్లో బీఎస్పీ నాయకులు విస్తృతంగా 'గడప గడపకు బీఎస్పీ.. అసెంబ్లీకి ఆర్ఎస్పీ' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నారు. ప్రతి ఇంటికి గడపకు "డా.ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఎందుకు సిఎం కావాలి"అనే కరపత్రాలను పంచుతూ బి.యస్.పి.సిద్ధాంతాలను ఆర్.యస్.పి. త్యాగాలను తెలియజేస్తూ ఏనుగుగుర్తును పరిచయం చేస్తూ రానున్న ఎలక్షన్ లో పినపాక అసెంబ్లీ గద్దను బి.యస్.పి. పాలించాలని, తెలంగాణ గడ్డ మీద ఆర్.యస్.పి. ముఖ్యమంత్రి కావాలని ఈ నియోజకవర్గంలో ఈ తెలంగాణ లో ఉన్న పేదరికాన్ని తరిమికొట్టాలని ప్రజలకు తెలియజేశారు. బహుజన సమాజ్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి డా,, ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఐ.పి.యస్. ముఖ్యమంత్రి ఐతే తెలంగాణ లో ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ పాఠశాలలు, ప్రతి పేద రైతుకు ఎకరం భూమి, బారు షాపులు బంధులుగా పాల కేంద్రాల ఏర్పాటు, విదేశీ విద్యా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, క్రీడాకారులకు ప్రత్యేక అవకాశాలు ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెడతారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ నల్లగట్ల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు కే వి రమణ, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కేసుపాక కృష్ణ, జిల్లా ఇ సి మెంబెర్ పాక వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గ ఇంచార్జి అల్లం కోటి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ మోహన్, ఉపాధ్యక్షులు జబ్బ కృష్ణ, ప్రచార కార్యదర్శి పీక మల్లేష్,ఎస్ కె సలీం, కంచర్ల నవీన్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నేడు తపాలా సేవలపై అవగాహన సదస్సు

**ఆమనగల్లు, విశాల భారతి:**ఆమనగల్లు తపాలా కార్యాలయంలో గురువారం తపాలా సేవలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అధికారి రవికుమార్ తెలిపారు. సదస్సులో తపాల శాఖ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు. తపాలా శాఖ ద్వారా అందిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సదస్సును సద్వినియోగం చేసుకోవాలనిఆయన కోరారు.



## కనుమరుగవుతున్న గుట్టలు

- సర్వాయి పాపన్న గుట్టపై గ్రానైట్ కన్ను
- అడ్డుపడ్డ గౌడ సంఘం నాయకులు

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని సర్వాయి పాపన్న (కొమ్ము) గుట్ట మీద గ్రానైట్ కన్ను పడగా గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు అడ్డుపడి గొడవ చేశారు. కరీంనగర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. పాపన్న గుట్టలను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదేనని.. పోరాట యోధుడు సర్వాయి పాపన్న సేవలను గుర్తు చేశారు. ఊరు కొడితేనేమి ఫలం పల్లె కొడితేనేమి.. ఫలం కొడితే గోల్కొండనే కొట్టాలి అని 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న (16501709) అని కొనియాడారు. ఆధిపత్య కులాల చరిత్రలో విస్మరణకు గురైన వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బత్తిలి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, సత్తన్న గౌడ్, పైడిపల్లి రవీందర్ గౌడ్ రాజు, కుమార స్వామి, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## రామనబోయిన శ్రీను మృతి పార్టీకి తీరని లోటు'

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పిండిప్రోలు గ్రామ నాయకుడు, అఖిలభారత రైతుకూలీ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు రామనబోయిన శ్రీను మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ నేతలు అన్నారు. ఆయన సంతాప సభను బుధవారం పిండిప్రోలు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సంతాప కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మదన్న, హాజరై మాట్లాడారు ముందుగా కామ్రేడ్ శీనన్నకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కామ్రేడ్ శీనన్న నమ్ముకున్న ఆశయాల కోసం విప్లవ పోరాటా పందాలు అనుసరిస్తూ ప్రతిఘటన పోరాటాలైనను బలపరుస్తూ పార్టీలో ఆంతరంగిక సీలికలు వచ్చినా కూడా అటువైపు ప్రయాణించకుండా పార్టీ సిద్ధాంతం వైపు పనిచేసినటువంటి వ్యక్తి అని ఆయన కుటుంబం నాటినుండి విప్లవ పోరాటాల వైపే ఆకర్షితులై అనేక నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితం గడిపిన ఆయన తండ్రి వీరస్వామిని, ఆదర్శంగా తీసుకొని ఆయన ఆదర్శ, ఆస్య, సాధనలో శ్రీను, ప్రయనిస్తూ ప్రతిఘటన పోరాటా లైను బలపరిచి నేటి వరకు న్యూడెమోక్రసీ రాజకీయాల వైపే పని చేశాడని ఆయన అన్నారు. ఈ సంతాప కార్యక్రమానికి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు దొండేటి ఆనంద రావు, సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు, (ఏఐకేఎంఎస్) అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి, వై ప్రకాష్, ప్రగశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పార్టీ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగు నాగయ్య, పప్పుల ఉపేందర్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## గిరిజన తండాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**ఆమనగల్లు, విశాల భారతి :** తలకొండపల్లి మండలంలోని గిరిజన తండాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపిట వేస్తోందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో పలు గిరిజన ప్రాంతాలకు మూడు కోట్ల 86 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తో కలిసి శంకుస్థాపన చేసారు. వెంకట్రావుపేట గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇల్లు నిర్మాణం అవుతున్న ఇండ్ల ప్రగతిని పరిశీలించారు. అదేవిధంగా తలకొండపల్లి మండలంలో వెంకట్రావు పేట గ్రామంతో పాటు గడ్డ తాండ, ఆర్లకుంట తండా, గర్మ్య తాండ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, వెంకట్రావు పేట సర్పంచ్ హైమావతి రమేష్, ఈశ్వర్ నాయక్, ఎంపీటీసీ సరితా గణేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ సింగిల్ విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.



## గంజాయి ప్యాకెట్లను పట్టుకున్న ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు

**నారాయణఖేడ్, విశాల భారతి:**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట మండల పరిధిలోని జాతీయ రహదారి 161 పై మాసాన్ పల్లి సమీపంలో ఓ డాబా వద్ద జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు 10 లక్షల విలువైన 80 కిలోల ఎండు గంజాయి స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడైన నాగర్ కర్నూల్ జిల్లా నియోజకవర్గ గన్ పూర్ ఆంజనేయ స్వామి తండాకు చెందిన రమేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ గంజాయి ఖమ్మం జిల్లా నుండి మహారాష్ట్ర లోని నాందేడ్ కు తరలిస్తున్నట్టు ఎస్సై దుబ్బాక శంకర్ వివరించారు. నిందితుడి వద్ద నుండి 80 ప్యాకెట్ల గంజాయి, సెల్ ఫోన్ను, కారును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని వివరించారు.




## మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**మనూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో మండలంలోని అభివృద్ధి పనులు విషయమై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొంగరి జయశ్రీ మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాములు, మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్ రావు పాటిల్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, మండల అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమాన్ని కోరే నాయకుడు జైపాల్ యాదవ్



**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మున్సిపాలిటీఅభివృద్ధి బిఆర్ఎస్ వల్లనే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు అభివృద్ధిని ఎవరు అడ్డుకుంటున్నారో ప్రజలకు తెలుసునని, ఆమనగల్లు మున్సిపాలిటీ ప్రజలకు మాయ మాటలు చెప్పి మున్సిపల్ ఎన్నికల్లో గెలిచారని అన్నారు. మున్సిపాలిటీకి కేంద్రం నుండి రెండు రూపాయల నిధులు తీసుకురాలేదు కానీ అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నరన్నారు. తమ నాయకుడు మూడు సార్లు గెలిచారని అంటున్నారు కానీ ప్రజా నాయకుడు, ప్రజా సంక్షేమం కోరే నాయకుడు ప్రతిసారి గెలుస్తాడాని ఐదు సార్లు ఓడలేదన్నారు. ఆమనగల్లు మార్కెట్ ఇంటిగ్రేటెడ్, కోటి రూపాయలతో గ్రంధాలయం, ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని పిఎచ్సి నుండి సిఎచ్సిగా మార్చిన అభివృద్ధి కనిపించటం లేదా అని అన్నారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షునిగా మాతంగి కిరణ్ కుమార్

- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

**గరిడేపల్లి విశాల భారతి:** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి గరిడేపల్లి మండల యువజన విభాగం అధ్యక్షునిగా మండలంలోని గానుగబండ గ్రామానికి చెందిన మాతంగి కిరణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మండల యువజన విభాగం అధ్యక్షునిగా ఎన్నికైన మాతంగి కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గరిడేపల్లి మండల అధ్యక్షునిగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి(BVHPS) రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, జిల్లా నాయకులు గుర్రం నరేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేశ్, జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ గరిడేపల్లి మండలంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని.. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.





## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

■ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, విశాల భారతి :** సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, సీఎం కెసిఆర్ చేపడుతున్న అబివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్ లోకి స్వచ్చంధంగా వస్తున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్న పేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘానికి చెందిన 50 కుటుంబాలు బుధవారం సర్పంచ్ పిట్ట కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు రమేష్, కన్నెబోయిన వెంకటేష్ మెట్టు మధు జలెందర్, బడే జానీ, చిల్ల నరేష్, చిల్ల నరసింహ, అంకిరెడ్డి శంకర్, సత్యనారాయణ, అంకిరెడ్డి ఉపేందర్, చిల్ల వీరేష్, మేడబోయిన విజయ్, అంకిరెడ్డి శ్రీను, అంకిరెడ్డి సత్యనారాయణ, చిల్ల ఉపేందర్, తెడ్ల. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డుల సమస్యలు పరిష్కరించాలి

■ ఐద్వా కేంద్ర కమిటీ మెంబర్ కేఎన్ ఆశాలత డిమాండ్
■ నల్గొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్గొండ, విశాల భారతి: తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదేండ్లుగా రేషన్ కార్డుల పంపిణీ లేదని 14 రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీ ధరలకు రేషన్ షాపుల ద్వారా అందించాలని ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు కేఎన్ ఆశాలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆశాలత మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులకు గత నాలుగు సంవత్సరాలుగా ఆన్లైన్ చేయడం జరిగిందని నేటికీ అవి అమలుకు నోచుకోలేదని అన్నారు. నూతనంగా పెళ్లయిన పిల్లలు కలిగిన రేషన్ కార్డులలో నమోదుకు అవకాశం లేదని అన్నారు. రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కిలోమీటర్ల మేర నడిచి వెళ్లాల్సిన పరిస్థితి బియ్యం ఉచితంగా లభించిన ఆటో కిరాయిలు 50 అవుతున్నాయని నూతన రేషన్ షాపులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలను ఎత్తేయాలని సబ్సిడీలు ఎందుకని అంటున్నారని ప్రజలు సరైన పౌషగా ఆహారం తినలేని పరిస్థితులు దాపురిస్తాయని ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు ఆందోళనకు గురి అవుతారని అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని అన్నారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు అందించడం లేదని బ్యాంకు గ్యారంటీ లేకుండా10 లక్షల రుణాలు ఇవ్వాలన్నారు. ఉజ్వల గ్యాస్ పథకం ఉచితంగా అందించి ధరలు రెట్టింపు చేశారని అన్నారు. ఉజ్వల గ్యాస్కు సబ్సిడీ అందడం లేదని అన్నారు. దేశంలో మహిళలపై



అఘాయిత్యాలు జరుగుతున్నాయని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి సమస్యలు వెలికి తీశామని అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి పాదురి గోవర్ధన జిల్లా కమిటీ సభ్యులు ఎండి సుల్తానా ఊర్మిళ పూలమ్మ గాద పద్మ బొల్లెపల్లి మంజుల సాయమ్మ జయమ్మ అండాలు శైలజ నూర్జహాన్ మరియమ్మ లక్ష్మమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాలలో రిజర్వేషన్ ఇవ్వాలి

■ ఓయూ జేఏసీ నేతలు మధు, శ్రీకాంత్ యాదవ్

**మోతె, విశాల భారతి:** అక్టోబర్ 1న కోదాడ బాలురు ఉన్నత పాఠశాలలో జరిగే గద్దర్ అన్న యాదిలో సంస్మరణ సభకు యువత కదం తొక్కాలని ఓయూ జేఏసీ నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. ఈ రోజు మోతె మండలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ కోసం తొలి దశ నుండి మలిదశ వరకు జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించిన రాజకీయపక్షాలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ప్రజా సంఘాలు ఉద్యమకారులను గుర్తించే రాజకీయ పక్షాలు అక్టోబర్ 1న జరగబోయే గద్దర్ అన్నయ్య యాదిలో సభలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మరియు మండల కో ఆర్డినేటర్ ఉప్పల వినోద్ మరియు సాయి కృష్ణ, రవి, సురేష్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి



**మఠంపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి లో గల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేవని యన్ యస్ యు ఐ మండల నాయకుడు చిలక లోకేష్, మండల మైనార్టీ నాయకుడు యం డి అక్బర్ పాషా ఆరోపించారు. బుధవారం మఠంపల్లి లోని మోడల్ స్కూల్ ను వారు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెనూ పాటించడం లేదని, విద్యార్థులు చెపుతున్నారని అధికారులు వెంటనే చర్యలు చెప్పట్టకుంటే ఆందోళన చేస్తామని వారు ఆరోపించారు. ఈకార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు తీర్చండి

■ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య

**మహబూబాబాద్/ తొర్రూర్, విశాల భారతి :** అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చాలి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య డిమాండ్ చేశారు.బీజేపి ఆధ్వర్యంలో ఈ రోజు తొర్రూర్ లో స్థానిక గెస్ట్ హౌస్ వద్ద అంగన్వాడీ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలన లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు.గత కొద్ది రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలపై సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ వారి ఉద్యమాన్ని పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తూ మొండి పట్టుదల కు పోతోందని ఇది సరియైనది కాదని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఉద్యోగులు చట్ట బద్ధంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారిని బెదిరింపులకు గురి చేయడం, సూపర్వైజర్ లో ద్వారా అంగన్వాడీ సెంటర్ లో తాళాలు పగులగొట్టించడం వంటి, ఉద్యోగాలు తీసెస్తామంటూ బెదిరింపులకు గురి చేయడం వారి హక్కులను కాల రాయడమేనని అని తెలిపారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె కు బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని,వారి కోర్కెలు తీర్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## 'ఇరిగిల లింగారెడ్డి ఆశయాలు కొన నసాగిస్తాం '

**మఠంపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో భూమి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటనికి నాంది పలికిన ధ్రువతార కామ్రేడ్ ఇరిగిల లింగారెడ్డి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలోని ఇరిగిల లింగారెడ్డి స్థూపం వద్ద ఆయనకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా భూక్య పాండు నాయక్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4 వేల మంది అమర వీరులు ప్రాణాలు అర్పించారు. రూ.10 లక్షల ఎకరాలు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కులం, మతం, రంగు పూసి హిందూ ముస్లీం ల పొరటంగా చిత్రించే పనిని బిజెపి చేస్తుందన్న ఆయన అన్నారు. దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, కే వెంకట్ రెడ్డి కే కోటయ్య, పొడిచెట్టి రాము,చల్ల లింగయ్య, బి శంబయ, గుండప్పకు సత్యం, ఇరిగి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



**మఠంపల్లి , విశాల భారతి :** హుజూర్నగర్ నియోజకవర్గంలోని లక్కవరం గ్రామానికి చెందిన రణపొంగు రాజేంద్రప్రసాద్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ ప్రాథమిక పాఠశాలలో విధులను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం ఉపాధ్యాయుడు గుండెపోటుతో మరణించిన వార్త తెలియగానే కుటుంబ సభ్యులు మరియు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు శోకసంద్రం లో మునిగారు. ఆరోగ్యంగా ఉండి ప్రతిరోజు తన విధులను నిర్వహించడంలో సమయ పాలనలో రాజేందర్ ప్రసాద్ ఆయనకు ఆయనే సాటి. రాజేంద్రప్రసాద్ పార్తివదేహాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాం మరియు పాఠశాల ఉపాధ్యాయులు లక్కవరం గ్రామ సర్పంచ్ మరియు యాతవాకిళ్ళ గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు తదితరులు పాల్గొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి భరోసా కల్పించారు



## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురికి రామరాజు యాదవ్ పరామర్శ

**నల్లగొండ, విశాల భారతి :** నల్గొండ పట్టణంలో సంకల్ప హాస్పిటల్ లో వివిధ కారణాల రీత్యా చికిత్స పొందుతున్న పలువురిని బుధవారం బీఆర్ఎస్ నాయకుడు, ఆర్ కే ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ పరామర్శించారు. వారికి మనోధైర్యం చెప్పి ఆస్పత్రి సూపరింటిడెంట్ రాముతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే ఐకాన్ ఆస్పత్రిలో కూడా పలువురిని పరామర్శించి వారికి రామరాజు యాదవ్ ధైర్యం చెప్పారు.




## క్షయ వ్యాధి నిర్మూలనకు సహకరించాలి

**మహబూబాబాద్/తొర్రూరు, విశాల భారతి :** చాప కింద నీరులా విస్తరిస్తున్న క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ చెప్యాల వనాకర్ రెడ్డి కోరారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురికి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 35 మందికి పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. బాధితులకు బహుళ ఔషధ చికిత్స మందులు అందజేశారు. ఈ సందర్భంగా వనాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటింటి సర్వేలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని కోరారు. ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరించి శాశ్వత లోపాలు, అంగవైకల్య బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. డివిజన్ వ్యాప్తంగా ప్రారంభమైన వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేలో వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. తొలి దశలోనే చికిత్స అందించడం ద్వారా వ్యాధిని అరికట్టవచ్చన్నారు. కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించి వ్యాధి రహిత డివిజన్ గా తొర్రూరును తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మానస, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగిఉన్న డిసియంను ఢీకొని యువకుడి మృతి



**విశాలభారతి,అమనగల్లు:** ఆగిఉన్న డిసియంను ఢీకొని యువకుడి మృతి చెందిన సంఘటన అమనగల్లు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన ఈర్లపల్లి కుమార్ అమనగల్లులో రికవరీ ఉద్యోగం చేసేవాడు. పని నిమిత్తం తిరిగి గ్రామానికి వెళ్లే క్రమంలో అమనగల్లు మండల పరిధిలోని కాటన్ మిల్ సమీపంలో ఆగి ఉన్న డిసియం ను ఢీ కొట్టండంతో అక్కడికక్కడే మృతి చెందాడు.



## తడి, పొడి సాగు విధానంలో అధిక దిగుబడులు

■ సూర్యాపేట జిల్లా మేనేజర్ జిషాన్

**గరిడేపల్లి, విశాల భారతి :** గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ స్వామి వివేకానంద, సంస్థ ఆధ్వర్యంలో గ్రామ ఎంపీటీసీ ఎస్.కె మున్నిషా బేగంచాంద్ మియా, అధ్యక్షతన మంగళవారం గ్రామ రైతులకు వరి సాగులో తడి పొడి నీటి యాజమాన్య పద్ధతిలో అధిక దిగుబడుల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా మేనేజర్ జిషాన్ మాట్లాడుతూ, రైతులందరూ వరి సాగులో ఎక్కువ మోతాదులో నీటిని వాడడం ద్వారా దిగబడి తగ్గుతుందని అన్నారు. చీడపీడలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అదేవిధంగా మీథేన్ గ్యాస్ కార్బన్ డయాక్సైడ్ ఉత్పత్తి పెరిగి పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. రైతు సోదరులందరూ ఈ తడి పొడి పద్ధతి అవలంబించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారుగా, వరి సాగులో అధిక లాభాన్ని సాధించినవారుగా, సమాజంలో గుర్తింపు కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో హుజూర్నగర్ సూపర్వైజర్ నేలపట్ల నరసింహారావు, గరిడేపల్లి కోఆర్డినేటర్ కొండ సైదులు గౌడ్, రైతులు గుండు వెంకటేశ్వర్లు, నర్సింగ్ సోమయ్య, నరసింహారావు, ముంత నాగయ్య, రేఖ బక్కయ్య, కీత శ్రీనివాస్, గుండు వెంకటేష్ , నాగేంద్రబాబు, దొంతగాని అంజయ్య, గూడెపు అమరయ్య, తో పాటు 30 మంది రైతులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ శివారు వ్యవసాయ భూమి లో నిల్వ ఉంచిన పిడిఎఫ్ బియ్యాన్ని పోలీసులు పట్టివేశారు. పచ్చరాల బొట్టు తండాకు చెందిన ధరావత్ వెంకటేష్ అనే వ్యక్తి పిట్టంపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమి లో ఒక రూముని కిరాయికి తీసుకొని ప్రజల నుండి పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి ఆ రూమ్ లో నిల్వ చేయడం జరిగింది. నమ్మదగిన సమాచారం ప్రకారం చిట్యాల పోలీసులు నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యంను TS 08UA 5635 అని నెంబర్ గల వాహనంలో 20 బ్యాగుల బియ్యాన్ని (10 క్వింటాల్లు) లోడు చేస్తుండగా పోలీసులు వెళ్లి పట్టుకోవడం జరిగింది.

గూగులోతు రూప్ సింగ్ గూగులోతు బుజ్జి ధరావత్ వెంకటేష్, వెంకటేష్ అనే నలుగురు వ్యక్తులను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.



# సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ టీచర్ల సమ్మె

**నార్కట్ పల్లి, విశాలభారతి:** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నార్కట్ పల్లి పట్టణంలో బుధవారం నాడు అంగన్వాడీ టీచర్ల నిరుద్యోగ నిరవధిక సమ్మె మూడవరోజు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు,ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం యూనియన్ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఇఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము గ్రాడ్యుటీ చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షల హెల్పర్లకు 5లక్షలు చెల్లించాలి, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి, 60 సం దాటిన అంగన్వాడీ ఉద్యోగులకు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలి, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. లక్ష్మి, డి.విజయ,వి.లక్ష్మి, ఉమా మహేశ్వరి,ఎస్ విజయలక్ష్మి, ఎం సునీత,ఎం సబిత, జే కవిత తదితరులు పాల్గొన్నారు.

# 'ది వ్యాక్సిన్ వార్' ట్రైలర్ రిలీజ్



విమర్శకుల ప్రశంసలు పొంది, కమర్షియల్ బ్లాక్‌బస్టర్ సాధించిన 'ది కాశ్మీర్ ఫైల్స్' తర్వాత సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి భారతదేశపు మొట్టమొదటి బయో సైన్స్ చిత్రం 'ది వ్యాక్సిన్ వార్'తో వస్తున్నారు. ఐ యామ్ బుద్ధా ప్రొడక్షన్స్ పై పల్లవి జోషి ఈ చిత్రాన్ని నిర్మిస్తూ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇంతకుముందు 'ది కాశ్మీర్ ఫైల్స్' కోసం వివేక్ అగ్నిహోత్రితో కలిసి పనిచేసిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ ఈ ప్రాజెక్ట్‌కు కూడా అసోషియేషన్ లో వున్నారు. ఈరోజు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ ఈ చిత్రం కోర్ పాయింట్ కోవిడ్ 19, వ్యాక్సిన్ డ్రిల్స్ గురించి కొన్ని అధ్యాయాలను ఆసక్తిరేకెత్తించేలా ప్రజంట్ చేసింది. వైరస్‌కు వ్యాక్సిన్‌ను రూపొందించే ఛాలెంజ్‌ని స్వీకరించిన సైంటిస్ట్ హెడ్ నానా పటేకర్‌తో వీడియో ప్రారంభమవుతుంది. దేశ భద్రత దృష్ట్యా ఈ విషయాన్ని అత్యంత రహస్యంగా ఉంచాలని ఆయన ఉన్నతాధికారులను కోరుతారు. దేశవాళీ వ్యాక్సిన్‌పై ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేలా ''నో, వ్యాక్సిన్‌ను రూపొందించడంలో భారతదేశం విజయవంతం కాలేదు'' అని ఓ జర్నలిస్ట్ వ్యాఖ్యానించే సన్నివేశం ట్రైలర్ వుంది. జర్నలిస్ట్ పాత్రని రైమా సేన్ పోషించారు. ట్రైలర్ అంతా యంగేజింగ్ గా వుంది. ప్రతి సన్నివేశం ఆసక్తిని రేపింది. ఈ చిత్రంలో నానా పటేకర్, అనుపమ్ ఖేర్, సప్తమి గౌడ, పరితోష్ సాండ్, స్నేహ మిలాండ్, దివ్య సేథ్ తదితరులు నటిస్తున్నారు.

# పెదకాపు-1 నా కెరీర్ లో గర్వంగా చెప్పుకునే సినిమా

యంగ్ టాలెంటెడ్ విరాట్ కర్ణ హీరోగా సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ 'పెదకాపు 1'. 'అఖండ'తో బ్లాక్‌బస్టర్ ను అందించిన ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలని పెంచింది. సెప్టెంబర్ 29న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపధ్యంలో చిత్రానికి డివోపీగా చేసిన స్టార్ సినిమాటోగ్రఫర్ ఛోటా కె. నాయుడు విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. శ్రీకాంత్ అడ్డాల తొలి చిత్రం 'కొత్త బంగారులోకం' చేసినప్పుడు... మా జర్నీ మొదలైయింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ తను చేసిన ప్రతి సినిమా కథ నాకు చెప్తారు. కలసి చేద్దామని అనుకుంటాం కానీ..నాకు డేట్స్ కుదరవు. 'పెదకాపు 1' కి వచ్చేసరికి.. ''కొత్తబంగారంలా ఇదొక డిఫరెంట్ ఫిల్మ్ .. ఎలాగైన కలసి చేయాలి. అవసరమైతే మీ కోసం వెయిట్ చేస్తానని శ్రీకాంత్ అన్నారు. తన సినిమాల్లానే శ్రీకాంత్ చాలా కూల్ గా వుంటారు. నాకొక కె విశ్వనాథ్ గారిలా అనిపిస్తారు. అయితే నారప్పతో ఆయనలో ఒక కొత్త ట్రాన్స్ ఫర్మేషన్ వచ్చింది. 'పెదకాపు 1' కథ చెప్పినప్పుడు కూడా ఇప్పుడు ట్రైలర్ లో ఏది చూశామో అంత ఇంటెన్స్ గా చెప్పారు. ఇందులో తన నటన కూడా మొదలుపెట్టారు. శ్రీకాంత్ ఇలాంటి ఒక సినిమా డైరెక్టర్ చేసి ఇలాంటి అవుట్ పుట్ ఇవ్వడం ఒక కెమెరా మెన్ గా నాకు షాక్ ఇచ్చింది. కష్టం అనే మాట నేను వాడనండీ. ఐతే ఒక్కటి మాత్రం నిజం.. పీసీ శ్రీరామ్ గారితో పోల్చుకునేంటంత గొప్పోడినైతే కాదు. పీసీ శ్రీరామ్ గారు అల్టిమేట్. విఎస్ఆర్ స్వామీ గారు, విన్సెంట్ గారు ..పీసీ శ్రీరామ్... వీళ్ళంతా గొప్పోళ్ళు. ఈ విషయంలో క్రెడిట్ దర్శకుడిదే. దర్శకుడి హెల్ప్ తోనే ఇలాంటి అవుట్ పుట్ వస్తుంది. కొత్త బంగారు లోకం విజువల్ కి కూడా ఇలానే మాట్లాడారు. చాలా బాగా తీశారని మెచ్చుకున్నారు. తర్వాత నేను చేసిన సినిమాకి అలా మాట్లాడలేదు. మళ్ళీ ఇప్పుడు శ్రీకాంత్ తో చేసిన గురించి ఇలా మాట్లాడుతున్నారు. ఇందులో తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే.. నా గొప్పదనం కంటే డైరెక్టర్ విజన్ ముఖ్యం. నేను చాలా గర్వంగా చెప్పుకునే ఎపిసోడ్ ఇది. 83నాటి వాతావరణం క్రియేట్ చేయడానికి కూడా చాలా హార్డ్ వర్క్ చేశాం. చాలా జాగ్రత్తలు తీసుకున్నాం.



# రవితేజ గారి నిర్మాణంలో చేయడం అదృష్టంగా భావిస్తున్నాను

## హీరోయిన్ గోల్డీ నిస్సీ



మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్‌వర్క్స్ లో మరో కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం 'ఛాంగురే బంగారురాజా' సెప్టెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మించారు. 'C/o కంచరపాలెం', 'నారప్ప' ఫేమ్ కార్తీక్ రత్నం హీరోగా నటిస్తుండగా, గోల్డీ నిస్సీ హీరోయిన్. రవిబాబు, సత్య ఈ చిత్రంలో ఇతర ప్రధాన తారాగణం. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్స్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ తో సినిమాపై క్యురియాసిటీని పెంచింది. సెప్టెంబర్ 15న వినాయక చవితి సందర్భంగా 'ఛాంగురే బంగారురాజా' విడుదలౌతున్న నేపథ్యంలో హీరోయిన్ గోల్డీ నిస్సీ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. నేను తెలుగమ్మాయిని. ఇంజనీరింగ్ చదువుకునే రోజుల నుంచే నటనపై ఆసక్తి వుండేది. కొన్ని షార్ట్స్ ఫిలిమ్స్ చేశాను. సినిమాలకి ఆడిషన్స్ ఇవ్వడం ప్రారంభించాను. రవితేజ గారి ప్రొడక్షన్ లో సినిమాకి ఆడిషన్స్ జరుగుతున్నాయని తెలుసుకొని ఆడిషన్స్ ఇచ్చాను. నా ఆడిషన్స్ నచ్చి సెలెక్ట్ చేశారు. 'ఛాంగురే బంగారురాజా' నా ఫస్ట్ బిగ్ సినిమా. ఇందులో నా పాత్ర పేరు మంగరత్నం. తను కానిస్టేబుల్. కొంచెం గ్రే షేడ్ వుంటుంది. మంగరత్నం ను బంగార్రాజు ఇష్టపడతాడు. లవ్ ట్రాక్ చాలా ఆసక్తికరంగా వుంటుంది. ఇందులో అన్ని పాత్రలకు ప్రాముఖ్యత వుంటుంది. నా పాత్ర మొదటి నుంచి చివరి వరకూ ట్రావెల్ అవుతుంది. నలుగురి కోణంలో చూపించే కథ ఇది. ఇందులో అన్నీ పాత్రలు కథలో కీలకంగా వుంటాయి. రవితేజ గారి నిర్మాణంలో నా మొదటి సినిమా చేయడం చాలా అదృష్టంగా ఫీలౌతున్నాను. ఇది నెక్స్ట్ లెవల్ ఫీలింగ్. ఇందులో నా పాత్ర కూడా చాలా బాగుంటుంది. ఇందులో నా పాత్రకు పెర్ఫార్మ్ చేసే స్కోప్ వుంది. భవిష్యత్ లో మంచి కంటెంట్ వున్న కథలు వస్తే అన్ని రకాల పాత్రలు చేయాలని వుంది.

# హీరో సాయి రామ్ శంకర్ జన్మదిన వేడుకలు



సెప్టెంబర్ 13 న ఈ రోజు హీరో సాయి రామ్ శంకర్ జన్మదినం . ఈ సందర్భంగా బంధు మిత్రులతో పాటు సన్నిహితులు అభిమానులు ఆనం దం గా బర్త్ డే వేడుకలను ఘనం గా నిర్వ హిం చుకున్నా రు. రెండు తెలుగు రాష్ట్రాల అభిమానులు ఉదయం నుం డి దేవాలయాలలో హీరో సాయి రామ్ శంకర్ పేరు మీద ప్రత్యే క పూజలు, అలాగే అనాధ శరణాలయాలలో అన్న దాన కార్య క్రమాలు నిర్వ హిం చారు. హైదరాబాద్ లోని వెయి దరువేయి సినిమా సెట్ లో ఘనంగా జన్మ దిన వేడుకలకు హీరో సాయి రామ్ శంకర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో హీరో మరియు ఆర్టిస్ట్ సునిల్ గారు, ఆర్టిస్ట్ భార్గవి గారు , ప్రొడ్యూసర్ దేవరాజు గారు డైరెక్టర్ నవీన్ రెడ్డి గారు, కెమెరా మెన్ సతీష్ ముత్యాల గారు బర్త్ డే వేడుకలో పాల్గొన్నారు. తదితరులు పాల్గొని హీరో సాయి రామ్ శంకర్ కు జన్మ దిన శుభాకాం క్షలు తెలిపారు. సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సాయి రామ్ శంకర్, యషా శివకుమార్ జంటగా నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పొత్తూరు నిర్మిస్తున్న చిత్రం "వెయ్ దరువెయ్""వెయ్ దరువెయ్" సినిమా షూటింగ్ పూర్తి అయింది. ఇక పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని త్వరలో రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు.



# రకుల్ ఆశలన్నీ వాటిమీదే..!

**టాలీవుడ్ లో ఎంత త్వరగా స్టార్ట్ స్టేటస్ తెచ్చుకుకుందో అంతే త్వరగా ఫాం కోల్పోయింది రకుల్ ప్రీత్ సింగ్. చిన్న సినిమాలతో మొదలైన ఆమె కెరీర్ స్టార్ హీరోల సరసన ఛాన్స్ వచ్చేలా చేసింది. ఆ సినిమాలన్నీ ఆమె కెరీర్ కు ఉపయోగపడతాయి అనుకోగా ఒకటి రెండు ఫ్లాపులు పడగానే అమ్మడి గ్రాఫ్ దారుణంగా పడిపోయింది. తెలుగులో రకుల్ కి అవకాశాలు రావట్లేదని చెప్పొచ్చు. బాలీవుడ్ లో కూడా రకరకాల ప్రయత్నాలు చేస్తున్నా అక్కడ సోసోగానే కెరీర్ కొనసాగుతుంది. సౌత్ లో కన్నా హిందీ సినిమాల్లో రకుల్ గ్లామర్ డోస్ పెంచింది. అక్కడ అజయ్ దేవగన్ లాంటి స్టార్స్ తో నటించిన అమ్మడు స్టార్ క్రేజ్ దక్కించుకోవడంలో వెనకపడింది. ఇక చేసేదేమి లేక వచ్చిన ఛాన్స్ ని చేసుకుంటూ వెళ్తుంది. ప్రస్తుతం అమ్మడికి కోలీవుడ్ లో రెండు సినిమాలు వచ్చాయి. అందులో ఒకటి శంకర్ డైరెక్షన్ లో కమల్ హాసన్ చేస్తున్న ఇండియన్ 2 కాగా మరోటి శివ కార్తికేయన్ లీడ్ రోల్ లో అయలాన్ సినిమా చేస్తుంది. ఇండియన్ 2 లో రకుల్ రోల్ ఎంత ఉంటుంది అన్నది చెప్పడం కష్టం. ఎటొచ్చి అమ్మడు తన ఆశలన్నీ కూడా శివ కార్తికేయన్ సినిమా మీదే పెట్టుకుంది. తమిళంలో టైర్ 2 హీరో నుంచి స్టార్ హీరోగా ఇప్పడిప్పడే అడుగులు వేస్తున్న శివ కార్తికేయన్ సినిమాలో హీరోయిన్ పాత్రలకు మంచి డిమాండ్ ఉంటుంది. అతని సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కాబట్టి రకుల్ ఆ సినిమా మీద నమ్మకం పెట్టుకుంది. ఈ రెండు సినిమాలు రకుల్ ని తిరిగి ఫాం లోకి తెచ్చేలా చేస్తాయా లేదా అన్నది చూడాలి. ఇటు సౌత్ తో పాటుగా అటు బాలీవుడ్ ఆడియన్స్ ని కూడా ఎంటర్టైన్ చేస్తున్న రకుల్ ఫ్రీ టైం ఉంటే చాలు ఫోటో షూట్స్ తో కూడా ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది. మరి ఇన్ని ప్రయత్నాలు చేస్తున్న అమ్మడికి లక్ కలిసి వస్తుందా లేదా అన్నది చూడాలి. తెలుగులో కొండపొలం తర్వాత రకుల్ తో సినిమా చేసేందుకు దర్శక నిర్మాతలు ఆసక్తిగా లేరు. యువ హీరోల సరసన అయినా సరే తనకు నో అబ్జెక్షన్ అని అంటున్నా ఛాన్స్ లు మాత్రం రావట్లేదు. అయినా సరే రకుల్ మాత్రం ప్రయత్నం చేయడం లో మాత్రం వెనక్కి తగ్గట్లేదు.**

# దిల్ సే' ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగా వుంది



రాజా విక్రమ్ ప్రధాన పాత్రలో భరత్ నరేన్ దర్శకత్వంలో శ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీధర్ మరిసా నిర్మించిన చిత్రం 'దిల్ సే'. న్యూ ఏజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. స్టార్ డైరెక్టర్ బాబీ కొల్లి దిల్ సే ట్రైలర్ ని లాంచ్ చేశారు. దర్శకుడు భరత్ నరేన్ యూత్ ఫుల్ అండ్ యునిక్ లవ్ స్టొరీతో 'దిల్ సే' ని ప్రజంట్ చేశారని ట్రైలర్ చూస్తుంటే అర్ధమౌతుంది. కాన్సప్ట్ చాలా డిఫరెంట్ గా వుంది. మాస్క్ వేసుకున్న అమ్మాయి ఎవరు? అనే క్యురియాసిటీ ట్రైలర్ చూసిన అందరికీలో కలిగింది. ట్రైలర్ యంగేజింగ్ అండ్ ఫన్ ఫుల్ గా వుంది. రాజా విక్రమ్ చాలా యీజ్ తో చక్కని నటన కనబరిచారు. నటీనటులంతా ఆకట్టుకున్నారు. నేపధ్య సంగీతం, కెమరాపనితనం ప్లజంట్ గా వున్నాయి. ట్రైలర్ సిరిస్ పై క్యురియాసిటీని పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ బాబీ కొల్లి మాట్లాడుతూ.. 'పవర్' సినిమా విడుదలైనప్పటి నుంచి భరత్ పరిచయం. దిల్ సే ట్రైలర్ చాలా బావుంది. టీం అంతా చాలా హార్డ్ వర్క్ చేశారు. ట్రైలర్ లో చూస్తుంటే అందరిలోనూ ఒక పాజిటివ్ వైబ్ కనిపిస్తోంది. రాజా విక్రమ్ ని చూస్తుంటే నా మొదటి సినిమా గుర్తుకు వచ్చింది. తను తప్పకుండా నెక్స్ట్ లెవల్ కి వెళ్లాలని కోరుకుంటున్నాను. భరత్ కి ఆల్ ది బెస్ట్. ట్రైలర్ చూసి అందులో అమ్మాయి ఎవరని అడిగాను. నాకు నా వైఫ్ కి తప్పితే యూనిట్ లో ఎవరికీ చూపించలేదని చెప్పాడు. అందరికీ థ్రిల్ సర్ ప్రైజ్ ఇవ్వాలనే ఈ కన్విక్షన్ చాలా నచ్చింది . అదే ఈ సినిమాకి ప్రేత్యకతని తీసుకొచ్చింది. అలాంటి పాత్రని నమ్మి చేసిన అమ్మాయికి ఆల్ ది బెస్ట్. విన్ ఓటీటీ ప్లాట్ ఫాం తో యువ ప్రతిభావంతులందరినీ ప్రోత్సహిస్తున్న రామోజీరావు గారికి, బాపినీడు గారి ధన్యవాదాలు. ఈ టీం అందరికీ ఆల్ ది బెస్ట్. అందరి కళ్ళల్లో విజయం సాధిస్తామనే నమ్మకం కనిపిస్తోంది. దిల్ సే ఖచ్చితంగా పెద్ద విజయం సాధించి అందరికీ మంచి పేరు తీసుకురావాలని కొరుకుంటున్నాను' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.